RNI No. APTEL/2012/53127

TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA.

సంపుటి: 16 | సంచిక : 47 | బుధవారం 27. 5. 2026 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్ | పేజీలు : 8 | వెల: 2.00

తెలంగాణ వాణి

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

9182328292

## ఏపీ పోలీసులు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదు

- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్
- తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌ను కలిశారు
- ఏపీ పోలీసులు తెలంగాణకు చేరుకున్నారంటూ ప్రచారం



తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌ను ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్ కలిశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల్లో తనపై చేస్తున్న దుష్ప్రచారంపై చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరినట్లు తెలిపారు. తన వ్యాఖ్యలను ఇప్పటికే పసంహరించుకున్నట్లు చెప్పారు. ఏపీ పోలీసులు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని ప్రొఫెసర్ నాగేశ్వర్ స్పష్టం చేశారు.

ఇటీవల ఓ టీవీ ఛానెల్‌లో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. ఈ నేపథ్యంలో ఆయనపై ఏపీలో పలు చోట్ల కేసులు నమోదైన విషయం తెలిసిందే. దీంతో నాగేశ్వర్‌ను అరెస్టు చేసేందుకు ఏపీ పోలీసులు తెలంగాణకు చేరుకున్నారంటూ ప్రచారం జరిగింది. దాన్ని ఏపీ ప్రభుత్వం ఖండించింది. ఇదంతా అసత్య ప్రచారమని స్పష్టం చేసింది.

## బండి భగీరథ్ పోలీస్ కస్టడీకి కోర్టు అనుమతి



- ప్రస్తుతం చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో ఉన్న భగీరథ్
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోర్టు పోలీసులకు గ్రీన్ సిగ్నల్
- 10 మంది ఫ్రెండ్స్‌ను విచారణ

తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన పాక్సో కేసు నిందితుడు బండి భగీరథ్‌కు ఉచ్చు మరింత బిగుస్తోంది. ప్రస్తుతం చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో ఉన్న భగీరథ్‌ను విచారించేందుకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోర్టు పోలీసులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నిందితుడిని పోలీస్ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం.. మూడు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అనుమతిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించారనే తీవ్ర ఆరోపణలపై బండి భగీరథ్‌పై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో పోక్సో సహా పలు సెక్షన్ల కింద కేసులు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసులో మరింత సమాచారాన్ని, కీలక ఆధారాలను రాబట్టేందుకు మూడు రోజుల పాటు పోలీసులు భగీరథ్‌ను పోలీసులు విచారించనున్నారు.

## కర్ణాటక సీఎం మార్పుపై హైడ్రామా

### డీకేకు ప్రియాంక మద్దతు!

- కర్ణాటక రాజకీయం ఢిల్లీలో వాడీవేడీ
- సీఎం మార్పుపై జోరుగా ప్రచారం
- ఖర్గేతో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ భేటీ

హైదరాబాద్ తెలంగాణ వాణి)

కర్ణాటక రాజకీయం ఢిల్లీలో వాడీవేడీగా సాగుతోంది. సీఎం మార్పుపై జోరుగా ప్రచారం సాగుతున్న వేళ కాంగ్రెస్ అధిష్టానం క్లారిటీ ఇచ్చింది. ఇవాళ ఇందిరా భవన్ లో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేతో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ భేటీ అయ్యారు. సుమారు 6 గంటల పాటు సాగిన ఈ సుదీర్ఘ భేటీ కొద్ది సేపటి క్రితమే ముగిసింది. ఈ భేటీ అనంతరం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ తో కలిసి మీడియా ముందుకు వచ్చి ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కర్ణాటక సీఎం మార్పు వార్తలన్నీ ఊహాగానాలే అని బయట ప్రచారం జరుగుతున్నట్లు లోపల అలాంటి అంశాలేవి చర్చకు రాలేదని స్పష్టం చేశారు. త్వరలో జరగబోయే రాజ్యసభ ఎన్నికలకు సంబంధించి మాత్రమే చర్చ జరిగిందన్నారు.



హైదరాబాద్ తెలంగాణ వాణి)

కేసీ వేణుగోపాల్ ప్రకటన ఇలా ఉంటే లోపల చర్చ మరొకలా ఉందనే ప్రచారం రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను పదవి నుంచి తప్పుకుని రాజ్యసభ ద్వారా ఢిల్లీకి వెళ్లాలని పార్టీ హైకమాండ్ కోరినట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపినట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. జాతీయ రాజకీయాల్లో సిద్ధరామయ్యకు మరింత ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. రాజ్యసభ ద్వారా జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించాలని హైకమాండ్ సిద్ధరామయ్యను కోరినట్లు తెలుస్తోంది. జాతీయ స్థాయిలో మరింత కీలక పాత్ర పోషించాలని ఇతర విషయాలు, సమస్యలు తాము చూసుకుంటామి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. కేవలం రాజ్యసభ ఎన్నికల అంశంపైనే చర్చించామనే కేసీ వేణుగోపాల్ ప్రకటన వెనుక సిద్దరామ్యయను రాజ్యసభకు పంపించే ఆలోచన కూడా ఉందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

కర్ణాటక ముఖ్యమంత్రి మార్పుపై హైడ్రామా కొనసాగుతున్న వేళ డీకే శివకుమార్‌కు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ మద్దతు ఉన్నట్లు తెలుస్తోంది. 2028 అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సిద్ధరామయ్య మరియు డీకే శివకుమార్ మధ్య భవిష్యత్తులో వచ్చే అధికార ఘర్షణలను నివారించాలంటే తక్షణమే సీఎంను మార్చడమే సరైన నిర్ణయమని ఆమె కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలపై ఒత్తిడి తెస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇటీవల కేరళ సీఎం ఎంపికలో వి.డి. సతీశన్ పేరు ఖరారు కావడం వెనుక ప్రియాంక గాంధీ బలమైన అండ ఉందనే అభిప్రాయాలు ఉండగా, ఇప్పుడు కర్ణాటకలోనూ ఆమె మాటే చెల్లుబాటు అయితే జాతీయ స్థాయిలో పార్టీ అంతర్గత వ్యవహారాల్లో ఆమె చరిష్మా, పట్టు మరింత పెరగడం ఖాయంగా కనిపిస్తోంది.



## రూ.వెయ్యి కోట్ల స్కామ్..

- ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టారు
- అంత ధైర్యం తహసీల్దార్‌కు ఎక్కడిది?
- ఈ వ్యవహారంపై సిట్, సీఐడీ విచారణ జరిపించాలి
- భూభారతిలో నిషేధిత జాబితాలో చేర్చాలి'
- మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్ తెలంగాణ వాణి)

రూ.వెయ్యి కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేశారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. శంషాబాద్ మండలం పెద్దషాపూర్‌లో 170 ఎకరాల భూమి ప్రభుత్వానికి చెందినదని ఆర్డీవో పేర్కొన్న నాలుగు రోజుల వ్యవధిలో అక్కడి తహసీల్దార్ పట్టా భూమిగా ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. రూ.వెయ్యి కోట్ల స్కామ్ జరిగితే.. తహసీల్దార్‌ను బదిలీ చేసి చేతులు దులిపేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, నేతలు ఎల్.రమణ, ముఠా గోపాల్‌తో కలిసి హరీశ్‌రావు మీడియా సమావేశం నిర్వహించారు.

“పెద్దషాపూర్‌లో 170 ఎకరాలు ప్రభుత్వ భూమి అని ఆర్డీవో స్పష్టంగా హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు.

## నరహరి లొంగుబాటు..

- మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ
- డీజీపీ సీవీ ఆనంద్
- మావోయిస్టు కార్యకలాపాలను నిర్మూలించేందుకు కృషి
- లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం సాయం



## వెలుగుమట్ల భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి

- తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత
- ఇళ్లు కోల్పోయిన బాధితులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలి
- గవర్నర్ శివప్రతాప్ శుక్లాకు వినతిపత్రం
- న్యాయం జరగకపోతే మళ్లీ పోరాట బాట

హైదరాబాద్ తెలంగాణ వాణి)





## కోహెడ ఫ్రూట్ మార్కెట్‌కు జూన్ 3న శంకుస్థాపన చేయనున్న సీఎం

కోహెడలో మొత్తంగా 239 ఎకరాల భారీ విస్తీర్ణంలో ఈ సమీకృత మార్కెట్

## తెలంగాణకు చల్లని కబురు..

- మండే ఎండలతో తల్లడిల్లిపోతున్న రాష్ట్ర ప్రజలకు వెదర్ మ్యాన్
- దాదాపు అన్ని జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు
- గత వారం రోజుల నుండి తెలంగాణలో ఎండలు

## అక్కడ నిర్లక్ష్యం చేస్తూ ఇక్కడ యాత్రలు చేయడం ఏమిటి?

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- గత బీఆర్ఎస్ పదేళ్ళ పాలనలో ఎంత ధాన్యం కొనుగోలు చేశారో చెక్ చేసుకోని మాపై విమర్శలు
- బీజేపీ పాలిత అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ ధాన్యం తెలంగాణ కొనుగోలు చేస్తోందని
- నిన్నటి వరకు 54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు



## ఇచ్చోడ మార్కెట్ యార్డ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**పంట కొనుగోళ్లతో పాటు గోదాంలకు తరలించే రవాణా ప్రకియ వేగవంతం చేయాలి.**

**ఇచ్చోడ మే 26 (తెలంగాణ వాణి)**
ఇచ్చోడ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్‌ను ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా సందర్శించి, క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మార్కెట్‌కు వస్తున్న పంట దిగుబడులు, ప్రస్తుత కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సేవలపై ఆయన అక్కడి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. యార్డ్‌లో జరుగుతున్న వివిధ పనుల పురోగతిని స్వయంగా అడిగి తెలుసుకున్న కలెక్టర్, కొనుగోలు కేంద్రాల నిర్వహణపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మార్కెట్ యార్డ్‌కు పంటను తీసుకువచ్చే రైతులకు తాగునీరు, నీడ వంటి కనీస మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి లోపాలు ఉండకూడదని అధికారులను ఆదేశించారు. పంట కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగాలని, తూకాల్లో ఎలాంటి వ్యత్యాసాలు రాకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే, కొనుగోలు చేసిన పంటను సకాలంలో గిడ్డంగులకు తరలించేలా రవాణా చర్యలు వేగవంతం చేయాలని, రైతులకు చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చూడాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో మండల ప్రత్యేక అధికారి రామారావు తహసీల్దార్ ఇమ్రాన్, పాక్స్ చైర్మన్ . శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ జలై జాక్కు,స్థానిక మార్కెట్, రెవెన్యూ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- మహిళలు వ్యాపార రంగంలో రాణించాలి - ప్రభుత్వ విప్
- తక్కువ ఖర్చు...నాణ్యమైన భోజనం - మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు
- 'మెప్మా' క్యాంటీన్ లో స్వయంగా భోజనం చేసిన మున్సిపల్ చైర్మన్





**వేములవాడ, మే 26 (తెలంగాణ వాణి)**
మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ముందు ఏర్పాటు చేసిన మెప్మా క్యాంటీన్ మరియు క్యాటరింగ్ కేంద్రాన్ని రాజరాజేశ్వరి దేవి మహిళా స్వశక్తి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ క్యాంటీన్‌ను ప్రారంభించారు. మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఇలాంటి క్యాంటీన్ల ఏర్పాటుకు పెద్దపీట వేస్తోందని, మహిళా సంఘాల సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వ్యాపార రంగంలో విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.?క్యాంటీన్ ప్రారంభోత్సవం అనంతరం వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు క్యాంటిన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన క్యాంటీన్‌లో స్వయంగా భోజనాన్ని స్వీకరించి, రుచిని మరియు నాణ్యతను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి వివిధ ప్రాంతాల నుండి వచ్చే పేద రోగులతో పాటు, వారి సహాయకులకు, అలాగే దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఈ క్యాంటీన్ ద్వారా ఎంతో మేలు జరుగుతుందని కొనియాడారు. చాలా తక్కువ ఖర్చుతోనే అందరికి నాణ్యమైన, రుచికరమైన, పరిశుభ్రమైన ఆహారం ఇక్కడ అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. దీనివల్ల ఒకవైపు ప్రజలకు తక్కువ ధరకే భోజన వసతి దొరకడమే కాకుండా, మరోవైపు స్థానిక మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు చక్కటి ఉపాధి లభించి వారు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ క్యాంటీన్‌ను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ? రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతుందని చైర్మన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్‌తో పాటు స్థానిక వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మెప్మా అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు భారీ సంఖ్యలో చేపట్టాలి : మాజీ మంత్రి సబితా రెడ్డి

బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదును భారీ సంఖ్యలో చేపట్టి పార్టీ పట్టిష్టతకు పని చేయాలని మాజీ మంత్రి సబితా రెడ్డి తెలిపారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు వికారాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ గట్టు రామచంద్రారావు జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఆనంద్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ పార్టీ సభ్యత్వ నమోదును భారీ సంఖ్యలో చేపట్టి పార్టీ పటిష్టతకు ప్రతి నాయకుడు కార్యకర్త పని చేయాలని తెలిపారు. అసలైన కార్యకర్తలు ఈ సభ్యత్వ నమోదుతో తేల్పోతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పై ప్రభుత్వం పై ప్రజల్లో విశ్వాసం పోయిందని ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వారు మోసం చేశారని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతాంగానికి తీరని అన్యాయం చేస్తుందన్నారు. రైతులకు రైతుబంధు డబ్బులు ఇస్తామని చెప్పి ఇప్పటికీ అనేక పర్యాయాలు ఈ ప్రభుత్వం ఎగొట్టి రైతుల నడ్డి విరిచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో నాయకుల్లో పూర్తిగా నమ్మకం పోయి ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ విజయం సాధించి మరోసారి అధికారం చేపట్టబోతుందని అన్నారు. వడ్ల కొనుగోలు పరిశీలనకు రైతు భరోసాతో బీజేపీ నాయకులు ఎమ్మెల్యేలు ఎంపీలు భరోసా యాత్రతో రాజకీయ యాత్ర కొనసాగిస్తున్నారని విమర్శించారు. రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని దీంతో రైతులు ధాన్యం తడిసిపోయి రోడ్ల పై నిరీక్షణతో ఉన్నారన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిచేస్తామని చెబుతూ ఏ ఒక్క పని కూడా చేయలేదని ఆమె విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదును భారీ సంఖ్యలో చేపట్టి పార్టీ పటిష్టపరిస్తే రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించే అధికారం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బతికుంటే సాయం సున్నా.. చస్తే కనీస గౌరవం కరువు!

- మృతదేహాన్ని భుజాలపై మోసుకెళ్లిన ఘటనపై కేటీఆర్ ఆగ్రహం
- "ప్రచారాలకు కోట్ల ఖర్చు.. పేదల అంతిమయాత్రకు వాహనం లేదా?" అంటూ కాంగ్రెస్ సర్కార్‌పై మండిపాటు



**హైదరాబాద్, మే 25:** తెలంగాణలో కాంగ్రెస్ పాలనలో మానవత్వం పూర్తిగా మాయమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర విమర్శలు గుప్పించారు. పేద ప్రజలు బతికున్నప్పుడు సహాయం దొరకకపోవడమే కాకుండా, మరణించిన తర్వాత కూడా కనీస గౌరవం దక్కని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ఓ వ్యక్తి మృతదేహాన్ని కుటుంబ సభ్యులే భుజాలపై మోసుకెళ్లాల్సి వచ్చిన ఘటన తెలంగాణ సమాజాన్నే కలచివేసిందన్నారు. ఈ ఘటనపై సామాజిక మాధ్యమం "ఎక్స్" వేదికగా స్పందించిన కేటీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రాథమిక అవసరాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. "బతికున్నప్పుడు సాయం లేదు.. చనిపోయాక కనీస మర్యాద కూడా లేదు" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ హయాంలో పేదల అంతిమయాత్ర కూడా గౌరవప్రదంగా సాగాలనే ఉద్దేశంతో మృతదేహాల తరలింపునకు ప్రత్యేక వాహనాలను అందుబాటులో ఉంచామని గుర్తు చేశారు. అదే ప్రజల పట్ల నిజమైన బాధ్యతాయుత పాలన అని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజల సమస్యలను పక్కనబెట్టి ప్రచార హోరులో మునిగిపోయిందని విమర్శించారు. పోస్టర్లు, సభలు, హెలికాప్టర్లు, పర్యటనల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ.. పేదలకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడంలో ఘోరంగా విఫలమైందన్నారు. రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేయడంలోనే ప్రభుత్వం బిజీగా ఉందని, సామాన్య ప్రజల బాధలు కనిపించడం లేదని ప్రశ్నించారు.

### రెండు గంటలు వేచిచూసినా స్పందన లేదు..!

భద్రాచలం పట్టణంలోని సుభాష్‌నగర్‌కు చెందిన కండె వెంకన్న (42) ఆదివారం వడదెబ్బకు గురై తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. తర్వాత మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్లేందుకు కుటుంబ సభ్యులు ఆస్పత్రి సిబ్బందిని మార్చురీ వాహనం కోసం పలుమార్లు వేడుకున్నారు. అయితే దాదాపు రెండు గంటల పాటు ఎదురు చూసినా ఎలాంటి స్పందన రాలేదని బంధువులు వాపోయారు. ప్రైవేటు వాహనం ఏర్పాటు చేసుకునే ఆర్థిక స్థోమత లేక చివరకు బంధువులే వెంకన్న మృతదేహాన్ని భుజాలపై మోసుకుంటూ ఇంటికి తీసుకెళ్లారు. ఈ హృదయవిదారక దృశ్యాన్ని చూసిన స్థానికులు కన్నీళ్లు పెట్టుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస సదుపాయాలు కూడా లేకపోవడం దురదృష్టకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### "ఇదేనా కాంగ్రెస్ చెప్పిన మార్పు?"

ఈ ఘటనపై స్పందించిన కేటీఆర్.. "తెలంగాణ గౌరవాన్ని వీధుల్లోకి లాగడానికే ప్రజలు ఈ ప్రభుత్వానికి అధికారం ఇచ్చారా?" అని ప్రశ్నించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని, ప్రతి పేద కుటుంబం గౌరవంగా జీవించాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేసిందన్నారు. ప్రస్తుతం మాత్రం పేదల ఆత్మగౌరవం దెబ్బతింటోందని, ప్రజా సమస్యల కంటే ప్రచార రాజకీయాలకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ధ్వజమెత్తారు. ఈ ఘటన ఒక కుటుంబం విషాదం మాత్రమే కాదని.. ప్రభుత్వ నిర్లక్ష్యానికి ప్రతీకగా నిలిచిందని కేటీఆర్ పేర్కొన్నారు.

# ధాన్యమంతా కొనుగోలు చేస్తాం!

- కేంద్రం తీరుపై మంత్రి తుమ్మల ఫైర్
- ఇప్పటికే 12 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ
- యాతలకుంట టన్నెల్ పనులపై సమీక్ష



**ఖమ్మం, మే 26** దేశంలో అన్ని రకాల పంటలను కొనుగోలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ఒక్కటేనని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. వరి ధాన్యం కొనుగోళ్ల ఆలస్యానికి కేంద్ర ప్రభుత్వ వైఖరే ప్రధాన కారణమని ఆయన ధ్వజమెత్తారు. తప్పులు కేంద్రానివైతే, బాధ్యత లేకుండా బీజేపీ నేతలు బస్సు యాత్రలు చేయడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. పశ్చిమ ఆసియా యుద్ధ ప్రభావంతో దేశంలో గన్నీ బ్యాగుల కొరత ఏర్పడిందని, కేంద్ర ప్రభుత్వ అనాలోచిత విధానాల వల్లే రైతాంగం ఇబ్బందులు పడుతోందని మండిపడ్డారు. డిజిటల్ ప్రక్రియలో లోపాల వల్ల ఎక్కడికక్కడ ధాన్యం రవాణా నిలిచిపోయిందని చెప్పారు. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్, బీజేపీ నేతలకు లేదన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని, మిగిలిన ప్రతీ గింజనూ కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. సోమవారం ఆయన యాతలకుంట టన్నెల్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాను కృష్ణా, గోదావరి జలాలతో సస్యశ్యామలం చేయడమే తన లక్ష్యమన్నారు. ఖమ్మం జిల్లాలో గోదావరి ప్రవాహ ప్రాంతం ఎక్కువ ఉన్నప్పటికీ, అత్యధిక భూభాగం నాగార్జున సాగర్ కెనాల్ కంటే ఎగువన ఉండటం వల్ల గతంలో జిల్లాకు గోదావరి ఆయకట్టు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసినప్పుడే ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందించాలని నాటి ముఖ్యమంత్రిని కోరినట్లు తుమ్మల గుర్తుచేశారు. నల్గొండ ఫ్లోరైడ్ బాధితుల కోసం నాటి సీఎం ఎన్టీఆర్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అవకాశం ఇచ్చారని, గోదావరిపై మొట్టమొదట దేవాదుల ప్రాజెక్టును తామే ప్రారంభించామని చెప్పారు. గోదావరి ఎత్తిపోతల పథకాలకు తప్ప మరో అవకాశం లేదని గుర్తించి, 1998లోనే దుమ్ముగూడెం ప్రతిపాదన తీసుకువచ్చామన్నారు. నాటి రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ పనులు గత ప్రభుత్వ హయాంలో కేవలం పంప్ హౌస్ నిర్మాణాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. కేసీఆర్ హయాంలో యాతలకుంట టన్నెల్ పూర్తి చేయడానికి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే మొదట రాజీవ్ లింక్ కెనాల్‌కు అనుమతులు ఇచ్చారని, కేవలం ఆరు నెలల్లోనే ఆ పనులను పూర్తి చేశామని మంత్రి తెలిపారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి అనుమతితోనే 15 నెలల స్వల్ప వ్యవధిలో రెండు కిలోమీటర్ల పొడవైన యాతలకుంట టన్నెల్ నిర్మాణం పూర్తయిందని వెల్లడించారు. ఈ టన్నెల్ ద్వారా సత్తుపల్లి ట్రంక్‌కు గోదావరి నీరు అందించబోతున్నామన్నారు. టన్నెల్ పనులు పూర్తి చేసిన ఏజెన్సీని, అధికారులను ఆయన అభినందించారు. ఆగస్టు 15వ తేదీలోగా లైనింగ్ పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 35 సంవత్సరాల క్రితమే డొక్కా సీతమ్మ అక్విడెక్ట్ నిర్మించామని గుర్తుచేశారు. ప్రాజెక్టుల కోసం భూములు త్యాగం చేసిన రైతులకు సరైన నష్టపరిహారం అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సందర్భంగా వెల్లడించారు.

# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం!

- కృష్ణా జలాలపై ఇరు రాష్ట్రాల మంత్రుల భేటీ
- రైతాంగ అవసరాలకే తొలి ప్రాధాన్యత
- సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి తుది నిర్ణయం: మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్, మే 26** నీటి వినియోగంపై ఉభయ రాష్ట్రాలకు సానుకూలంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల ప్రయోజనాల పరిరక్షణకు అనుకూలంగా ఉండేలా ఒప్పందాలు కుదుర్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల వినియోగం, తాగు, సాగునీటి అవసరాలపై కర్ణాటక చిన్న నీటిపారుదల శాఖ మంత్రి బోసురాజుతో కలిసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సోమవారం ఆయన సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి పాల్గొన్నారు. రాయచూరు లోకసభ సభ్యుడు జి. కుమార్ నాయక్, నాగర్‌కర్నూల్ లోకసభ సభ్యుడు మల్లు రవితో పాటు రాయచూరు రూరల్ శాసనసభ్యుడు బసనగౌడ దద్దల్, ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మేఘారెడ్డి, శివకుమార్ రెడ్డి, వంశీకృష్ణ హాజరయ్యారు. అధికారుల తరఫున రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శి ఐ. శ్రీధర్, సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్, ఈఎన్సీ రమేష్ బాబు, కర్ణాటక చిన్న నీటిపారుదల శాఖ కార్యదర్శి బి.కె. పవిత్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కృష్ణా జలాల వినియోగంపై పరస్పర అవగాహనతో స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు నిర్వహించామని చెప్పారు. భవిష్యత్తులో అనుసరించబోయే విధానాలు ఉభయ రాష్ట్రాలకు ప్రయోజనకరంగా ఉండేలా నిర్ణయాలు తీసుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు ఎలాంటి భంగం వాటిల్లనుండా అనుసరించాల్సిన ప్రతిపాదనలను కర్ణాటక మంత్రి బోసురాజుకు సమగ్రంగా వివరించినట్లు తెలిపారు. కృష్ణా నదిపై ప్రతిపాదిత బారేజ్ నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలపై విస్తృతంగా చర్చించామని వెల్లడించారు. తెలంగాణ సాగునీటి, తాగునీటి హక్కుల పరిరక్షణ, భవిష్యత్ అవసరాలకు అనుసరించాల్సిన విధివిధానాలపై ప్రాథమిక చర్చలు జరిపినట్లు మంత్రి పేర్కొన్నారు. అంతరాష్ట్ర సమన్వయంతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేలా రూపొందించిన ప్రతిపాదనలను కర్ణాటక ప్రభుత్వం ముందుంచినట్లు చెప్పారు. కృష్ణా నది జలాశయాల వినియోగంపై జరిగిన ఈ చర్చల్లో తెలంగాణ రైతాంగ సాగునీటి అవసరాలకు పూర్తి స్థాయిలో ప్రాధాన్యత ఇచ్చామని స్పష్టం చేశారు. రాష్ట్ర హక్కులకు భంగం కలగకుండా, ఉభయ రాష్ట్రాలకు సానుకూలంగా ఉండేలా కృష్ణా జలాల వినియోగంపై కూలంకషంగా మాట్లాడామన్నారు. రెండు రాష్ట్రాల మధ్య జరిగిన ఈ చర్చల వివరాలను ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి వివరించి, త్వరలోనే సమిష్టి నిర్ణయం తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## సీఎం రేవంత్‌తో 'ఆటా' ప్రతినిధుల భేటీ!

**హైదరాబాద్, మే 26** అమెరికాలోని మేరీల్యాండ్‌లో ఈ ఏడాది జూలై 31 నుండి ఆగస్టు 2 వరకు నిర్వహించనున్న 19వ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) తెలుగు మహాసభలకు హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆటా ప్రతినిధులు ఆహ్వానించారు. సోమవారం సచివాలయంలో వారు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సీఎంను కలిసిన వారిలో ఆటా అధ్యక్షుడు జయంత్ చల్లా, నేషనల్ కోఆర్డినేటర్ శరత్ వేముల, కాన్ఫరెన్స్ రీజినల్ కోఆర్డినేటర్ తిరుమల రెడ్డి, ఈశ్వర్ బండా, ప్రవీణ్ పాల్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా మహాసభల ఏర్పాట్లను వారు ముఖ్యమంత్రికి వివరించారు.



## రాంగోపాల్ కుటుంబాన్ని పరామర్శించిన యూని యన్ నాయకులు



**వేములవాడ:మే 25 (తెలంగాణ వాణి)**
తెలంగాణ యూని యన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షు లు,కోరుట్ల పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు గంగుల రాంగోపాల్ మాతృ మూర్తి ఇటీవల అనారో గ్యంతో పరమదించారు. మంగళవారం టియుడబ్ల్యూ జే రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా,సీనియర్ జర్నలిస్ట్, వేములవాడ ప్రస్తుత ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీలు కోరుట్లలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతా పాన్ని వ్యక్తపరిచి పరామర్శిం చారు. ఈ సందర్భంగా మృతు రాలి చిత్రపటానికి నివాళుల ర్పించారు. ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆ కుటుంబానికి ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, మృతురాలి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాం క్షించారు.

## బాల్య వివాహ రహిత తెలంగాణ కార్యక్రమం



**కరీంనగర్ టౌన్:మే 26 (తెలంగాణ వాణి)**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ శివాజినగర్ అంగ న్వాడీ కేంద్రం మరియు అంబేద్కర్ భవన్ హాల్ లో 27వ డివిజన్ కార్పొరేటర్ బోట్ల శ్యామల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో -బాల్య వివాహ రహిత తెలంగాణ మహిళా థీమ్ తో కార్యక్రమం నిర్వహిం చడం జరిగినది. ఈ కార్యక్ర మంలో 27వ డివిజన్ కార్పొ రేటర్ బోట్ల శ్యామల కిరణ్ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాలు వల్ల కలిగే ఆడ పిల్లలకు కలిగే నష్టల గురుంచి తెలియజేసారు. ఇప్పుడు ఉన్న యువత సినిమాలలో చూపించినదే ప్రేమ అనుకుని తల్లిదండ్రులను ఎదురించ డం. ప్రేమ వివాహానికి ఒప్పు కోక పోతే లేచి పోయి పెళ్లి చేసుకొని ఎందరో అమ్మాయి లు వాళ్ళ జీవితాలను నాశ నం చేసుకున్నారాని అన్నారు. యువత ఒక మంచి లక్ష్యాన్ని ఏర్పాచుకొని వాటి సాధన కై కృషి చేయాలి అని అన్నారు. సీడీపీఓ సబిత మాట్లాడుతూ 1098 టోల్ ఫ్రీ నెంబర్ గురుంచి చెప్పారు. బాల్య వివాహల కంప్లైంట్స్ 1098 కి కాల్ చేసి నేరుగా చెప్పవచ్చు న్నారు. మహిళలు తమ ఆరోగ్య పట్ల శ్రద్ధ చూపాలి మహిళలు ఆరోగ్యాంగా ఉంటే నే కుటుంబం ఆరోగ్యాంగా ఉంటుంది అని తద్వారా ఆరోగ్య సమాజం నిర్మించ బడుతుందని అన్నారు. పీహెచ్సి లలో మహిళలు హెల్త్ చెక్ అప్స్ చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో 27డివిజన్ కార్పొరేటర్ బోట్ల శ్యామల కిరణ్ కుమార్ , ఐసీడిఎస్ సూపర్వైజర్స్ రేణుక .వార్డ్ ఆఫీసర్ తిరుమల,సివో సునీత , అంగన్వాడీ టీచర్స్ ఆర్పి ఎస్ మహిళలు పెద్ద సంఖ్యలో హాజరైనారు.

## బాల్య వివాహ రహిత తెలంగాణకు కృషి చేయాలి



**మానకొండూర్:మే 26 (తెలంగాణ వాణి)**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవా లను పురస్కరించుకుని "బాల్య వివాహ రహిత తెలంగాణ" అనే కార్యక్రమా న్ని మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మానకొండూరు మండలం అన్నారం గ్రామపంచాయ తీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి హాజరైనా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,"బాల్య వివాహం-బతుకు ఆగం" అనే నినాదంతో,18 సంవత్సరాలు అమ్మాయికి మరియు 21 సంవత్సరాలు అబ్బాయికి నిండే అంత వరకు వివాహం చేయడం బాల్య వివాహ నిరోధక చట్టం-2006 ప్రకారం నేరమని అన్నారు. ఎవరైనా బాల్య వివాహాన్ని ప్రోత్సహిం చినా,జరిపించినా శిక్షకు అర్హులని,ఎవరికైనా బాల్య వివాహం జరుగుతున్నట్టు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 1098 కి సమాచా రం ఇవ్వాలని సూచించారు. బాల్య వివాహాలు పిల్లల విద్య,ఆరోగ్యం,భద్రత, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతాయని అన్నారు. బాల్య వివాహ రహిత తెలంగాణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ పరిధిలో బాల్య వివాహ నిరోధం,నిర్మూలనకు సంబం ధించిన తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు,సిడిపిఓ, రెవెన్యూ ఇన్స్పెక్టర్,సూపర్వై జర్,చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కోఆర్డినేటర్,డిహెచ్ఈ డబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్,సఖీ పారామెడికల్ సిబ్బంది మరియు అంగన్వాడి టీచర్స్ పాల్గొనడం జరిగింది.

## ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియ వెంట వెంటనే పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్, మే:26(తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలో ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా, నిరంతరాయంగా పూర్తి చేస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం లక్ష్మణచందా మండలంలోని తిరుపల్లి గ్రామంలోని గోదామును కలెక్టర్ సందర్శించి, ట్రాక్టర్ల ద్వారా జరుగుతున్న వరి ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యం



అన్లోడింగ్ ప్రక్రియను వెంట వెంటనే పూర్తి చేయాలని సూచించారు. గోదాం మొత్తం నిల్వ సామర్థ్యం, ఇప్పటివరకు నిల్వ చేసిన ధాన్యం పరిమాణం, అన్లోడింగ్ కోసం వేచి ఉన్న ట్రాక్టర్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే, ప్రస్తుతం పనిచేస్తున్న హమాలీల సంఖ్యపై ఆరా తీసి, అవసరమైతే మరింత మంది హమాలీలను నియమించి అన్లోడింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. హమాలీలకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, తహసీల్దార్ సరిత, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న అన్‌లోడింగ్‌కు అంతరాయం కలుగకుండా చర్యలు చేపట్టాలి

- **ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి**
- **జిల్లా కలెక్టర్ అంకిత్**

**భద్రాద్రి బ్యూరో (తెలంగాణ వాణి)**
లక్ష్మీదేవిపల్లి మండలంలోని బంగారు చిలక మొక్కజొన్న నిల్వ గోడౌన్‌తో పాటు ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. బంగారు చిలక మొక్కజొన్న గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్, గోడౌన్‌కు చేరుతున్న మొక్కజొన్న లారీల అన్‌లోడింగ్ ప్రక్రియను వేగ వంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. గోడౌన్‌లో 2,500 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. సుజాతనగర్, కొత్తగూడెం, టేకులపల్లి, ఇల్లందు, చర్ల, సమ్మెట, బూర్గంపాడు, ఆళ్లపల్లి, గుండాల తదితర మండలాల నుంచి మొక్కజొన్న ఇక్కడికి వస్తోందని తెలిపారు. అన్‌లోడింగ్ ప్రక్రియ ఆలస్యం



కాకుండా రాత్రివేళల్లో కూడా పనులు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసం తగిన లైటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు హమాలీలను నియమించాలని సూచించారు. గోడౌన్‌లో మొక్కజొన్న నిల్వల అన్‌లోడింగ్ తీరును, బస్తాలను భద్రపరుస్తున్న విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, పూర్తి నిల్వ సామర్థ్యాన్ని వినియోగించుకునేలా పంటను నిల్వ చేయాలని, ఎలాంటి నష్టం కలుగ



కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిల్వ సామర్థ్యాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించుకునేలా మొక్కజొన్న బస్తాలను సాధ్యమైనంత ఎక్కువ ఎత్తులో పేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ పరిశీలనలో తహసిల్దార్ శిరీష, పంచాయతీరాజ్ అధికారి శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ రహిత తెలంగాణే ధ్యేయం: జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్, మే : 26 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
బాల్య వివాహ రహిత ఆదిలాబాదు జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక"లో భాగంగా మంగళవారం గుడిహత్నూర్ మండలం మన్నూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా వారోత్సవాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారుల భద్రతకు సంబంధించిన వివిధ టోల్ ఫ్రీ నంబర్ల పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే జిల్లాలో బాల్య వివాహ రహితంగా నిలిచిన గ్రామ పంచాయతీలను అభినందిస్తూ వారికి ప్రత్యేక ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, బాల్య వివాహ రహిత తెలంగాణ సాధనే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. చట్టప్రకారం వివాహానికి అమ్మాయిలకు కనీసం 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలని స్పష్టం చేశారు. బాల్య వివాహాలు అనేవి పిల్లలను




చదువుకు దూరం చేయడమే కాకుండా, వారి శారీరక, మానసిక ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవి బాలల బంగారు కలలను, వారి ఉజ్వల భవిష్యత్తును పూర్తిగా నాశనం చేస్తాయని, అందుకే సమాజంలో బాల్య వివాహాలకు చెక్ పెట్టి ప్రతి ఒక్కరూ బాల్యాన్ని రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా పెద్ద నేరమని, ఈ చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. బాల్య వివాహం జరిపించినా, దానికి సహకరించి నిర్వహించినా, లేదా ఆ వివాహాన్ని ఏ రూపంలోనైనా ప్రోత్సహించినా సరే... చట్టప్రకారం వారికి 2 సంవత్సరాల కఠిన జైలు శిక్ష లేదా ఒక లక్ష రూపాయల జరిమానా, లేదా కొన్ని సందర్భాల్లో ఈ రెండు శిక్షలను కలిపి విధిస్తారని పేర్కొన్నారు. పిల్లల హక్కులను కాపాడటం, వారిని ఉన్నత చదువుల వైపు ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని గుర్తు చేశారు. జిల్లాలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే, వాటిని అరికట్టడానికి వెంటనే ప్రభుత్వ ఉచిత చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098 కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని, ప్రజలందరూ భాగస్వాములై బాల్య వివాహ రహిత సమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి మిల్కా, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, సర్పంచ్ పూనమ్ బోద్కే, షూర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, మే : 26 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
విద్యార్థులు చిన్నప్పటి నుండే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బంది పిల్లలు, వారి కుటుంబ సభ్యులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 85 శాతం పైగా మార్కులు సాధించిన 50 మంది విద్యార్థులకు, వారి కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా ఎస్పీ ప్రశంసాపత్రాలను అందజేసి, అభినందించారు. సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు




తాము భవిష్యత్తులో సివిల్ సర్వీసెస్, డాక్టర్స్, ఇంజనీర్స్, ఏఐ టెక్నాలజీ, చార్టెడ్ అకౌంటెంట్, పైలట్ వంటి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకున్నామని జిల్లా ఎస్పీకి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నత స్థాయికి ఎదిగి, వారి సంరక్షణ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడంతో పాటు జిల్లా పోలీసుల కీర్తి ప్రతిష్ఠలను మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా త్వరలోనే కెరీర్ గైడెన్స్ పై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి, వివిధ ఉద్యోగ అవకాశాలు, ఉన్నత విద్య, పోటీ పరీక్షలపై నిపుణులతో శిక్షణ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన పి మౌనిక , పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 20 సంవత్సరాలైనా బస్టాండ్ లేదు.. సాత్ నంబర్ గ్రామ ప్రజల ఆవేదన

**ఆదిలాబాద్, మే : 26 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం సాత్ నంబర్ గ్రామ ప్రజలు నేటికీ బస్సు కోసం ఎండలో, వర్షంలో రహదారి పైనే నిరీక్షించాల్సిన పరిస్థితి కొనసాగుతోంది. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు గ్రామ పరిసర ప్రాంతంలో బస్టాండ్ లేదా బస్ షెల్టర్ లేకపోవడంతో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోజు కూడా మండు టెండలో మహిళలు,వృద్ధులు, పిల్లలు రహదారి పక్కనే బస్సు కోసం నిరీక్షిస్తున్న దృశ్యం గ్రామ ప్రజల సమస్య తీవ్రతను స్పష్టంగా తెలియజేస్తోంది. ముఖ్యంగా ఎండాకాలంలో మండు టెండలు, వర్షాకాలంలో వర్షాలకు తడుస్తూ ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. జాతీయ రహదారి -- 44 విస్తరణ మరియు అభివృద్ధి పనులు జరిగి దాదాపు 20 సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ, రహదారికి ఆనుకుని ఉన్న అనేక గ్రామాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్లు మరియు బస్ షెల్టర్లు ఏర్పాటు చేయడం జరిగింది. అయితే సాత్ నంబర్ గ్రామానికి మాత్రం ఇప్పటి వరకు బస్టాండ్ ఏర్పాటు చేయకపోవడం సంబంధిత అధికారుల తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనంగా గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ సమస్యపై గ్రామ ప్రజలు పలుమార్లు ఎన్. ఎహ్. ఏ. ఐ. అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. ప్రజల ప్రాథమిక అవసరాన్ని కూడా పట్టించుకోకుండా వ్యవహరించడం పట్ల గ్రామ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సాత్ నంబర్ గ్రామ ప్రజల సమస్యను గుర్తించి, ప్రయాణికుల సౌకర్యార్థం అత్యవసరంగా బస్టాండ్ లేదా బస్ షెల్టర్ ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



## మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఎన్నిక



**హసన్ పర్తి మే26(తెలంగాణ వాణి ప్రతినిధి)**
హసన్ పర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఎన్నిక కార్యక్రమం మండల అభివృద్ధి అధికారి పి. సుమనవాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ బి. పద్మ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కోఆర్డినేటర్లు, ఎన్జీవోలు పాల్గొన్నారు. బాలల రక్షణ, సంరక్షణ కోసం మండల స్థాయిలో 20 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పి. సుమనవాణి మాట్లాడుతూ, బాలల రక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని, క్షేత్రస్థాయిలో బాలల సంక్షేమానికి అంకితభావంతో సేవలందించాలని సూచించారు. హసన్ పర్తి సీడీపీవో స్వరూప కన్వీనర్‌గా, మిగతా అధికారులు మండల స్థాయిలో సమన్వయంతో విధులు నిర్వహించాలని కోరారు. హసన్ పర్తి పోలీస్ స్టేషన్ సబ్ఇన్‌స్పెక్టర్ గోవర్ధన్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టీ. భార్గవ్, ఏపీఎం డి. నారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు బి. పద్మ, ఎస్. కల్పన, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సమితి కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్, డిహెచ్ఈడబ్ల్యూ వి. స్వర్ణలత, షేర్ ఎన్జీవో ఫీల్డ్ వర్కర్ జమున, ఏపీఓ జయలక్ష్మి, జయగిరి గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ టీచర్ రజని మండల స్థాయిలో బాలల పరిరక్షణ కోసం నిరంతరం ఈ కమిటీపనిచేస్తుందని అధికారులు తెలిపారు.



## పిఏసి అధ్యక్షుడు ఎగుల నర్సింలు ఆధ్వర్యంలో జిలుగు బస్తాల విక్రయం

**ఎల్లారెడ్డి మే 26 తెలంగాణ వాణి ప్రతినిధి**
ఎల్లారెడ్డి పిఏసిఎస్ సహకార సంఘం నందు మంగళవారం జిలుగు బస్తాలు పి ఐ సి అధ్యక్షులు శ్రీ ఏగుల నరసింహులు ఆధ్వర్యంలో జిలుగు బస్తాల విక్రయం జరిపినారు. మరియు పి ఐ సి డైరెక్టర్ మర్రి సూర్య ప్రకాష్, లంబాడి లక్ష్మణ్, చిన్నంగారి సుఖేందర్ రెడ్డి నాగం గోపికృష్ణ మరియు రైతులు అందరు కలిసి జీలుగు బస్తాలను ప్రారంభోత్సవం చేసి వారి చేతుల మీదుగా విక్రయించినారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన సదస్సు

- అందరి సహకారంతో ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి
- జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత



**ములుగు,మే26(తెలంగాణ వాణి):**
మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో జిల్లాలోని ములుగు,మల్లంపల్లి,వెంకటాపూర్,గోవిందరావుపేట మండలాలకు చెందిన వివాహాలు నిర్వహించే పురోహితులు,ఖాజీలు,పాస్టర్లు,టెంట్ హౌస్ నిర్వాహకులు,ఫోటోగ్రాఫర్లు,బ్యాండ్ మేళం నిర్వాహకులకు బాల్య వివాహ నిరోధక చట్టంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అవగాహన కార్యక్రమం నేడు 11 గంటలకు ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ఈసందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత మాట్లాడుతూ ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్,గోవిందరావుపేట మండలాలకు చెందిన వివిధ మతాల మత పెద్దలు,వివాహాలు నిర్వహించే వ్యక్తులు,టెంట్ హౌస్ నిర్వాహకులు,ఫోటోగ్రాఫర్లు, బ్యాండ్ మేళం నిర్వాహకులు తదితరులు తప్పనిసరిగా ఈ అవగాహన సదస్సులో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన,సామాజిక,ఆరోగ్యపరమైన ప్రభావాలపై పూర్తి అవగాహన పొందడంతో పాటు ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు

## సర్పంచ్ 'ద్విపాత్రాభినయం'పై డీపీఓకు ఫిర్యాదు

### మ్యాక్స్ (ఎం.ఏ.సి.ఎస్) ఇసుక సొసైటీ వ్యవహారంలో ముదిరిన వివాదం

**మణుగూరు, మే 26:**
ఏజెన్సీ ప్రాంతంలోని ?భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల పరిధిలో ఉన్న ఓ గ్రామ పంచాయతీ సర్పంచ్ వ్యవహారశైలిపై సొంత పాలకవర్గమే తిరుగుబాటు బావుటా ఎగురవేసింది. సర్పంచ్ హోదాలో ఉంటూనే, గిరిజన ఇసుక సొసైటీ (ఎం.ఏ.సి.ఎస్) అధ్యక్షురాలిగా అదనపు బాధ్యతలు నిర్వహించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన వార్డు సభ్యులు.. ఏకంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీ అధికారి (డీ పీ ఓ) కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పంచాయతీలో మొత్తం 12 వార్డులకు గాను 9 మంది సభ్యులు ఏకతాటిపైకి వచ్చి సర్పంచ్‌కు వ్యతిరేకంగా ఫిర్యాదు లేఖపై సంతకాలు చేయడం స్థానికంగా సంచలనంగా మారింది.

**ఫిర్యాదులోని ప్రధానాంశాలు:**
సదరు సర్పంచ్ ఎన్నికల ముందు నుంచే ఇసుక సొసైటీ అధ్యక్షురాలిగా ఉన్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత కూడా ఆ రెండు లాభదాయక, అధికారిక పదవుల్లోనూ ఆమెనే కొనసాగుతున్నారు. ఇది స్పష్టంగా 'ప్రయోజనాల సంఘర్షణ' కి దారితీస్తోందని వార్డు సభ్యులు తమ ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నారు. పంచాయతీ ప్రథమ పౌరురాలిగా ఉన్న అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఇసుక సొసైటీలో అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని, దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని వారు ఆరోపించారు.

**పారదర్శకత లోపించింది:**
ఇసుక తవ్వకాలు, రవాణా నిర్వహణలో పారదర్శకత పూర్తిగా లోపించిందని, కేవలం వ్యక్తిగత ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారని వార్డు సభ్యులు మండిపడ్డారు. దీనివల్ల గ్రామ ప్రజలకు సమాన అవకాశాలు దక్కడం లేదని, స్థానిక పాలనపై ప్రజల్లో ఉన్న నమ్మకం సన్నగిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధిగా ఒకేసారి ఇలాంటి వాణిజ్య, ఆర్థిక సంస్థల్లో కీలక హోదాలో కొనసాగడం చట్టపరంగానే కాకుండా నైతికంగా కూడా అనుచితమని లేఖలో స్పష్టం చేశారు.

**చర్యలు తీసుకోవాలని డిమాండ్..**
నిబంధనలకు విరుద్ధంగా రెండు పడవల ప్రయాణం చేస్తున్న సర్పంచ్ తీరుపై తక్షణమే సమగ్ర విచారణ జరపాలని వార్డు సభ్యులు డిమాండ్ చేశారు. వాస్తవాలను నిర్ధారించి, అవసరమైతే సంబంధిత హోదా నుంచి ఆమెను తొలగించేలా కఠిన చర్యలు చేపట్టాలని, గ్రామ పంచాయతీ పరిపాలన పారదర్శకంగా కొనసాగేలా తగిన ఆదేశాలు జారీ చేయాలని డీపీఓను కోరారు. జిల్లా ఉన్నతాధికారులకు వార్డు సభ్యుల నుంచి అధికారికంగా ఫిర్యాదు అందడంతో.. సదరు సర్పంచ్‌పై 'ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్' నిబంధనల కింద అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారన్నది ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది.

## గుమ్మడిదల మున్సిపాలిటీలో 15 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు, మే 26, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
నూతనంగా ఏర్పడిన గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డును అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని అన్నారం, దోమడుగు, వీరన్న గూడెం, బొంతపల్లి, గుమ్మడిదలలో 15 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు స్థానిక పాలకవర్గం సభ్యులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ప్రతి వార్డులో మౌలిక వసతులతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు గుమ్మడిదల మున్సిపల్ పరిధి లోని వివిధ పరిశ్రమల సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్యా గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దశరథ్, సీనియర్ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణితశాస్త్రంలో కస్ప శ్రీలతకు పీహెచ్.డీ.

**పటాన్ చెరు, మే 26, (తెలంగాణ వాణి రిపోర్టర్,):**



హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని కస్ప శ్రీలత డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'నానోద్రవాలు, హైబ్రిడ్ నానోద్రవాలు అయస్కాంత-ద్రవగతి ప్రవాహ విశ్లేషణ' చేసి, ఆమె సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివారెడ్డి షేరి మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ డాక్టరల్ పరిశోధన, శక్తి వ్యవస్థలు, ఎలక్ట్రానిక్స్ శీతలీకరణ, పర్యావరణ నమూనా వంటి అధునాతన సాంకేతిక అనువర్తనాలలో ఉష్ణ, ద్రవ్యరాశి బదిలీ సామర్థ్యాన్ని మెరుగుపరచడంపై దృష్టి పెట్టినట్టు తెలియ జేశారు.
ఈ అధ్యయనం, నానోద్రవాలు, హైబ్రిడ్ నానోద్రవాలతో కూడిన సంక్లిష్ట నాన్-లీనియర్ ప్రవాహ వ్యవస్థలను విశ్లేషించడానికి గాలెర్కిన్ ఫైనైట్ ఎలిమెంట్ పద్ధతిని, మ్యాట్ లాబ్-ఆధారిత సిమ్యులేషన్లను ఉపయోగించిందన్నారు. ఈ పరిశోధన ఫలితాలు ఉష్ణ-ద్రవ వ్యవస్థలు, గతిశాస్త్ర పరిశోధనల పురోగతికి గణనీయంగా దోహదపడతాయని వివరించారు. డాక్టర్ శ్రీలత సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జిల్లా అభివృద్ధిలో ఆర్డీఓ వెంకటేష్ సేవలు ప్రశంసనీయం

- మేడారం మహాజాతర విజయవంతంలో కీలక పాత్ర
- సమర్థవంతమైన సేవలకు ఘన సత్కారం
- జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు

**ములుగు,మే26(తెలంగాణ వాణి)**
:ములుగు జిల్లా అభివృద్ధిలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వెంకటేష్ సేవలు ప్రశంసనీయమని,ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం శ్రీసమ్మక్క సారలమ్మ మహాజాతర విజయవంతం కావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు.ములుగు జిల్లాలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వెంకటేష్‌కు మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆర్డీఓ వెంకటేష్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్డీఓ వెంకటేష్ జిల్లాలో తన విధుల కాలంలో సమర్థవంతమైన పరిపాలన అందించారని



ప్రశంసించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతూ ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేశారని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు,రెవెన్యూ పరిపాలన,మేడారం మహాజాతర నిర్వహణ సమయంలో సమన్వయంతో వ్యవహరించి ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు.అధికారులు,ప్రజాప్రతినిధులతో సమన్వయం పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించారని, తన పనితీరుతో సహచర అధికారుల అభిమానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. జిల్లా అభివృద్ధికి ఆయన అందించిన సేవలు అభినందనీయమని కొనియాడారు. కొత్త స్థానంలో కూడా ఇదే నిబద్ధత, అంకితభావంతో పనిచేసి మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావులు మాట్లాడుతూ ఆర్డీఓ వెంకటేష్ విధి నిర్వహణలో నియమనిబద్ధత,క్రమశిక్షణతో ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వహించారని తెలిపారు. రామచంద్రపూర్ భూముల రీసర్వేలో తనకంటూ ప్రత్యేక ముద్రను సంపాదించుకున్నారని, జూనియర్ అధికారులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని కొనియాడారు. మేడారం మహాజాతరలో ప్రోటోకాల్ విధుల్లో సమర్థవంతంగా పనిచేశారని పేర్కొన్నారు. వివిధ భూ సమస్యలను సత్వరమే పరిష్కరించడంలో తన వంతు పాత్ర పోషించారని తెలిపారు. బదిలీపై వెళ్తున్న ఆర్డీఓ వెంకటేష్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో పనిచేసిన అనుభవం తనకు ఎంతో ప్రత్యేకమని అన్నారు. జిల్లా అధికారుల సహకారంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం లభించిందని తెలిపారు. అందరి సహకారాన్ని ఎప్పటికీ మరువలేనని పేర్కొన్నారు. జిల్లాలో పనిచేయడం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. మేడారం మహాజాతరలో విధులు నిర్వహించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన స్థానిక మంత్రి అనసూయ సీతక్కకు,జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్లకు,అన్ని మండలాల ఎమ్మార్వోలు,ఎంపీడీఓలకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో మళ్లీ అవకాశం లభిస్తే ములుగు జిల్లాలో సేవలందించడానికి సిద్ధంగా ఉంటానని తెలిపారు.

## జహీరాబాద్ ఈద్గాలో బక్రీద్ ఏర్పాట్ల పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ యూనూస్

- వ్యర్థాల నిర్వహణపై అధికారులకు చైర్మన్ కీలక ఆదేశాలు

**జహీరాబాద్/టౌన్: మే 26(తెలంగాణ వాణి ప్రతినిధి)**
బక్రీద్ పండుగను పురస్కరించుకుని జహీరాబాద్ పట్టణంలోని ఈద్గా మైదానంలో జరుగుతున్న పండుగ ఏర్పాట్లను జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ యూనూస్ స్వయంగా పరిశీలించారు. పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఈద్గా వద్ద పారిశుద్ధ్య పనులు సాఫ్ సఫాయి పకడ్బందీగా చేపట్టి ప్రార్థనల కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని ఆయన అధికారులకు



ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా పండుగ సందర్భంగా వచ్చే జంతు వ్యర్థాలను ప్రజలు రోడ్ల మీద లేదా ఆరుబయట ఎక్కడపడితే అక్కడ పారేయకుండా చూడాలని, ఆ వ్యర్థాలను తప్పనిసరిగా మున్సిపాలిటీకి చెందిన వ్యాన్లు లేదా ట్రాలీలకు మాత్రమే అప్పగించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే, జహీరాబాద్ పట్టణంలోని ప్రతి వార్డులో వార్డు కౌన్సిలర్లు అందుబాటులో ఉండాలని, వారు స్థానిక శానిటేషన్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని సూచించారు. పండుగ వాతావరణంలో పట్టణ ప్రజలకు, ప్రార్థనలకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అని ఏర్పాట్లు చేయాలని వారు తెలిపారు.

## చింతలబోరిలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

### 80 బైకులు సహా పలు వాహనాలు సీజ్

**నిర్మల్ - భైంసా: మే 26 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా భైంసా మండలం చింతలబోరి గ్రామంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో 80 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో,ఒక నాలుగు చక్రాల వాహనాన్ని సీజ్ చేసి సంబంధిత రియలైజేషన్స్ విధించారు.





కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ సాయికిరణ్,రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్,రూరల్ ఎస్ఐ సుప్రియ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఎస్పీ సాయికిరణ్ మాట్లాడుతూ గ్రామాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు,వాటి ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు,గంజాయి వినియోగం,మద్యం సేవించి వాహనాలు నడపడం,మైనర్ డ్రైవింగ్ వంటి సామాజిక దురాచారాలపై హెచ్చరించారు. ఆస్తి సంబంధిత నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం అవసరమని సూచించారు.

## కుక్కకాటుతో మహిళ మృతి చెందడం అత్యంత బాధాకరం

### సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా

**లక్ష్మీదేవిపల్లి, మే 26 (తెలంగాణ వాణి)**
కుక్కకాటుతో మహిళ మృతి చెందడం అత్యంత బాధాకరమని, బాధిత నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ ఎస్సీ కాలనీ, చాటివారిగూడెం గ్రామపంచాయతీకి చెందిన మారె రాములమ్మ (50) అనే మహిళ కుక్కకాటుతో మృతి చెందగా, మంగళవారం ఆమె భౌతికకాయాన్ని ఆయన సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వీధి కుక్కల సంచారం విపరీతంగా పెరిగిపోయిందని, కుక్కకాటు వల్ల ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాములమ్మ మృతి పట్ల తన గాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కల నివారణకు గట్టి చర్యలు చేపట్టాలని, బాధిత కుటుంబానికి



ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం అందించి అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కోణంనేని సాంబశివరావు మృతురాలి కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. కాగా నివాళులర్పించిన వారిలో జ్యోతిబసు, పిచ్చయ్య, మిరియాల రాము, లక్ష్మయ్య, జాన్సన్, క్రాంతి, రాజేష్, కళ్యాణ్, జ్ఞానముత్యం తదితరులు ఉన్నారు.

## మంత్రి పొంగులేటి ఆదేశాలతోనే పాల్వంచలో భూసమస్యలకు పరిష్కారం

### డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల

**పాల్వంచ, మే 26 (తెలంగాణ వాణి)**
రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతోనే పాల్వంచలోని భూసమస్యలకు పరిష్కారం జరుగుతుందని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆదేశాలతో కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ ప్రాంతానికి చెందిన 2వ డివిజన్ (ప్రశాంతి నగర్), 45వ డివిజన్ (కొమ్ముగూడెం), 31వ డివిజన్ (పాలకొయ్య తండా), 32వ డివిజన్ గాంధీనగర్ (నవ భారత్) డివిజన్ లలో మంగళవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ డివిజన్ స్థాయి సమావేశాల్లో కొత్వాల ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రసంగించారు.
ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా భూసమస్యల పరిష్కారానికై ఇచ్చిన హామీల పరిష్కారానికై



కట్టుబడి ఉన్నదన్నారు. పాల్వంచ ప్రజలను ఆవేదనకు గురి చేస్తున్న 999, 817, 727, 444 సర్వే నెంబర్ల సమస్యల పరిష్కారానికి మంత్రి పొంగులేటి చొరవ చూపిస్తున్నారన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ కే సాధ్యం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలు



కాంగ్రెస్ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని, కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కార్పొరేటర్లు మాలంపాటి భవిత, దంతేబోయిన నరేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు నూకల రంగారావు, పి. నరహరి, కాంగ్రెస్ నాయకులు మాలోత్ కోటి నాయక్, మాలంపాటి కిరణ్, చంటి, భరత్, దప్పు రాము తదితరులు పాల్గొన్నారు.



## ఎడ్ల బండిపై సుడా కార్యాలయానికి వెళ్లిన సుడా చైర్మన్

### పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై వినూత్న నిరసన

**కరీంనగర్, మే 26 (తెలంగాణ వాణి)**
పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం వరుసగా పెంచుతున్నందుకు నిరసనగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎడ్ల బండిపై తన ఇంటి నుండి సుడా కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు ఇంధన ధరలు పెంచుతూ సామాన్య ప్రజలపై భారం మోపడం సిగ్గుచేటని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు స్లో పాయిజన్ ఇచ్చినట్టుగా ప్రతిరోజూ ధరలు పెంచుతోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో ప్రజలను మభ్యపెట్టి ఇప్పుడు భారాలు మోపుతోందని మోడీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని, లేకపోతే ప్రజలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హెచ్చరించారు.

## మృతుని కుటుంబానికి మంత్రి పరమార్శ



**ధర్మారం: మే 26 (తెలంగాణ వాణి )**
ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వెలమ మల్లారెడ్డి కుటుంబ సభ్యులను మంగళవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట స్థానిక నాయకులు మాజీ ఎంపీపీ కొడారి హనుమయ్య, దాగేటి ఉదయ్ యాదవ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పాలకుర్తి రాజేశం గౌడ్, ఏం సి డైరెక్టర్ ఈదుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్ ఇండియా బస్సులో అగ్నిప్రమాదం

ఇబ్రహీంపట్నం : ఎయిర్ ఇండియా బస్సులో అగ్నిప్రమాదం సంభవించిన ఘటన అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ నుండి పెద్ద అంబర్‌పేట్ వైపు ఎయిర్ ఇండియా బస్సు ప్రయాణిస్తుంది. సరిగ్గా ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డుకు చేరుకోగానే అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పెద్దఅంబర్‌పేట్ సమీపంలోకి బస్సు రాగానే బస్సు నుండి ఒక్కసారిగా పొగలు, మంటలు ఎగసిపడ్డాయి. వెంటనే అప్రమత్తమైన స్థానికులు పోలీసులకు, అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు.

## పశువుల రవాణాపై అప్రమత్తంగా ఉండాలి

**-పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా-**



**మందమర్రి మే 26 (తెలంగాణ వాణి విలేకరి)**

బక్రీద్ సందర్భంగా పశువు ల అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. మంగళవా రం మంచిర్యాల జోన్, మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని టోల్‌గేట్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, ఆదేశా లు ఇచ్చి,వివరాల నమో దు రిజిస్టర్లను పరిశీలించా రు.ఈ సందర్భంగా సీపీ మాట్లా డుతూ,బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణా ను అరికట్టేందుకు రామ గుండం పోలీస్ కమిషన రేట్ పరిధిలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.చెక్‌పోస్ట్ వద్ద అమలులో ఉన్న భద్రతా చర్యలను పరిశీలించి, విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, వాహనాలు, పశువుల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని, సంబంధిత పత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలిం చాలని ఆదేశించారు. అనుమానాస్పద వాహ నాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించా రు.విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి తెలిపారు. పండుగ సమయంలో శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రజలు పోలీసులకు సహక రించాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్**




**నల్లగొండ మే 26( తెలంగాణ వాణి ప్రతినిధి)**

బాల్య వివాహాలను అరికట్టడంతోపాటు, బాలికల అభివృద్ధి కి సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ప్రజాబిపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం నుండి నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాన్ని పురస్కరించుకుని మంగళ వారం నల్గొండ పట్టణంలోని రెడ్ క్రాస్ భవనంలో మహిళ ,శిశు,దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహల రహిత తెలంగాణ లక్ష్యంతో "బాల్య వివాహ నిషేధ చట్టం--2006"పై విద్యార్థులకు ఉద్దేశించి నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

## తెలంగాణ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయండి

**మందమర్రి, మే 26 (తెలంగాణ వాణి విలేకరి)**

సింగరేణి మందమర్రి ఏరియా ఆధ్వర్యంలో జూన్ 2 న 12వ తెలంగా ణ రాష్ట్ర ఆవిర్భావ దినో త్సవ వేడుకలను అత్యం త వైభవంగా నిర్వహించ నున్నామని ఈవేడుకలలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని మంగళవారంఅధికారులు ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమానికి మంద మర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి "జాతీయ జెండా ఆవిష్క రణ చేసి వేడుకలను ప్రారంభించనున్నట్లు తెలిపారు.వేడుకలలో భాగంగా స్టాల్స్ నిర్వహణ కుఆహ్వానం పలుకుతు న్నామని సింగరేణి హైస్కూల్ గ్రౌండ్స్‌లో ఫుడ్ స్టాల్స్ ఇతర స్టాల్స్ నిర్వహించాలనుకునే ఆసక్తి గల వారు ఈ నెల 28.నుండి 30. వరకు, స్టాల్స్ పెట్టదలచిన వారు జి ఎం కార్యాలయంలో మీ పేరు, పెట్టబోయే స్టాల్ వివరాలను నమోదు చేసుకుని టోకెన్ పొందవలెనని కోరారు. వివరాలకు 7013359316 8688150 431 గల నంబర్లను సంప్రదించాలని కోరారు.

## తుర్క కాశ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**



**చౌటుప్పల్, మే 26 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**

తుర్క కాశ కార్మికుల సమస్యల గురించి గత శాసనమండలి సమావేశంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినందుకు కృతజ్ఞతగా మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో పి.బి గార్డెన్ లో తెలంగాణ తుర్క కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వం నుంచి మంజూరైన రాళ్లు కట్ చేసే కట్టర్లను వంద మందికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మరియు సియాసత్ హబ్ ఫౌండేషన్ చైర్మన్ అమీర్ అలీ ఖాన్ తో కలిసి పంపిణీ చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ నెలికంటి సత్యంని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో తుర్క కాశ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందించిన మంత్రి

**ధర్మారం: మే 26 (తెలంగాణ వాణి)**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రానికి చెందిన బొమ్మగాని తిరుపతి గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ గత కొద్ది రోజులుగా హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇట్టి విషయాన్ని గౌడ సంఘ అధ్యక్షుడు పాలకుర్తి రాజసం గౌడ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి మెరుగైన వైద్య చికిత్స కోసం ప్రభుత్వం నుండి రూ "250000 వేలు మంజూరు చేయించి అట్టి ఎల్ఓసిని గౌడ సంఘం నాయకులకు మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో దాగేటి ఉదయ్ యాదవ్, ఉప సర్పంచ్ ఎలిగేటి మల్లేశం, వార్డ్ సభ్యులు బొమ్మగాని సతీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# గిడ్డ శ్యామ్ మరణం ఉద్యమానికి తీరనిలోటు

- **కన్వయన్స్ డ్రైవర్స్ కోసం అహర్నిశలు కృషి చేసిన శ్యామ్**
- **సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మధు**
- **శ్యామ్ అంత్యక్రియల్లో పాల్గొన్న సీఐటీయూ రాష్ట్ర, జిల్లా నాయకులు**

**కొత్తగూడెం సింగరేణి, మే 26 (తెలంగాణ వాణి)**



సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం కొత్తగూడెం బ్రాంచ్ అధ్యక్షులుగా, కన్వయన్స్ డ్రైవర్ల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన నేతగా అందరి మన్ననలు పొందిన శ్యామ్ అకాల మరణం సింగరేణి కాంట్రాక్టు కార్మికులలకు తీరని లోటని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి మధు అన్నారు. శ్యామ్ ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శ అనంతరం, అర్ధరాత్రి ఆసుపత్రి వద్దకి చేరుకొని శ్యామ్ భౌతిక కాయాన్ని సందర్శించిన యూనియన్ నాయకులు సీఐటీయూ జెండా కప్పి ఘనంగ నివాళు లు అర్పించారు. 2020 సంవత్సరం నుండి సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘంలో పని చేస్తు ప్రతి సమస్య తనదిగా భావించి , కార్మికుల హక్కులకోసం నిరంతరం కృషి చేసిన నాయకుడు శ్యామ్ అని అన్నారు. కన్వయన్స్ డ్రైవర్ల సంఘం ఏర్పాటు చేసి, వారి ప్రత్యేక సమస్యల పరిష్కారం కోసం, వారికి హెల్త్ కార్డుల నుండి వారి జీతాల పెంపుదల వరకు ప్రతి అంశాన్ని పోరాట ప్రయత్నం చేసిన నాయకుడు శ్యామ్ కృషి అభినందనీయం అన్నారు. అతి తక్కువ వయసులో తీవ్ర అనారోగ్యం కారణంగా కన్ను మూసిన తీరు ప్రతి ఒక్కరినీ కంట తడి పెట్టి మన నుండి భౌతికంగా దూరం కావడం బాధాకరమని ఆయన అన్నారు. తను ఎంచుకున్న పోరాట మార్గాన్ని మనమంతా కలిసి ఆచరణ మార్గాన్ని చూపెట్టేలా కృషి చేయాలని కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. భౌతిక కాయాన్నీ సందర్శన చేసి నివాళులర్పించిన వారిలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజె రమేష్, పట్టణ కన్వీనర్ భూక్య రమేష్, జిల్లా కమిటీ సభ్యులు లిక్కి బాలరాజు, సింగరేణి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు, కార్యదర్శి రాజారావు, విజయగిరి శ్రీనివాస్, వై వెంకటేశ్వరరావు, సురం ఐలయ్య, నందిపాటి రమేష్ గుగులోత్ సక్రాం, భాస్కర్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిగూడం పెద్దాయపల్లి గ్రామ పంచాయితీని కలిసి అభివృద్ధి చేద్దాం

- **ప్రజావాణి లో చేసిన పిర్యాదుకి స్పందించిన పెద్దయిపల్లి సర్పంచ్ బి.గాయత్రి**

**బాలానగర్ మే 26(తెలంగాణ వాణి ప్రతినిది )**



బాలానగర్ మండలంలోని పెద్దాయపల్లి గ్రామ సర్పంచ్ బి. గాయత్రి లక్ష్మయ్య మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో తనపై గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు అభివృద్ధి పనులకు తీర్మానం ఇవ్వడం లేదని ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ విషయంలో తనది ఎలాంటి తప్పు లేదని, గ్రామ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఖాతాలో మూడ నిధులు 50 లక్షలు మొత్తంవచ్చాయి. అయితే ఇప్పుడు ఉన్న మూడ రూ.24 లక్షల ముడా నిధులు ఉన్నాయని, వాటితో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు పరస్పర సమన్వయంతో పని చేస్తే ఎలాంటి ఇబ్బంది లేకుండా అభివృద్ధి పనులకు తాను తీర్మానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. అయితే అధికార పార్టీ నాయకులు తామే రూ.24 లక్షల పనులు చేయాలని పట్టుబట్టడంతో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు తమతో సమన్వయం చేసుకుని గ్రామాభివృద్ధి పనులకు శ్రీకారం చుడితే తాను ఎల్లప్పుడూ సహకరించేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. ఇతర కాంట్రాక్టర్లకు పనులు అప్పగిస్తే ప్రజాస్వామ్యంగా ఓట్లు వేసి గెలిపించిన ప్రజలు తమపై నమ్మకం కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులు రాజకీయాలకు అతీతంగా స్పందించి గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామం వార్డ్ మెంబెర్స్ ఉప సర్పంచ్ పర్వీన భేగం. గోవర్ధన్ రెడ్డి, బి.లక్ష్మయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పది రోజుల్లో కల్లాలలో దాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిచేయాలి

- **దాన్యం కోనుగోలులో లారీల కొరత, హమాలీల ఇబ్బందులను త్వరితగతిన అదిగమించాలి.**
- **నల్గొండ, యాదాద్రి జిల్లాల అదికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**చౌటుప్పల్, ఏప్రిల్ 26 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**



మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా యాసంగి పంట దాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ఎలా కొనసాగుతోందని ప్రస్తుతం ఏఏ మండలాలలో ఎంత దాన్యం కొనుగోలు చేశాం కల్లాలలో ఎంత దాన్యం ఉంది దిగుబడికి తగిన నిలువ సామర్థ్యం ఆయా మండ లాలలో ఉందా లేదా నిలువ సామర్థ్యం లేని మండలాలకకు చెందిన దాన్యం ఎటు తరలిస్తున్నారు. హమాలీల కొరత, లారీల కొరత ఎంత మేరకు ఉంది కొనుగోల్లు వేగవంతం చేయడానికి క్షేత్ర స్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలకు తాత్కాలిక పరిష్కార, శాశ్వత పరిష్కారాల మార్గాలు ఏమున్నాయనే అంశాలకు సంబందించి మంగళవారం మునుగోడులోని అదికారిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నల్గొండ, యాదాద్రి జిల్లాల అదికారులతో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. నల్గొండ జిల్లా పరిదిలోని మునుగోడు, చండూరు, ఘట్టుప్పల్ , నాంపల్లి, మర్రిగూడ మండలాలలో గత సంవత్సరంలో మొత్తం 2,85,560 క్వింటాళ్ల సేకరణ జరగగా, ఈ సంవత్సరం 4,20,430 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది.ఇప్పటికే 3,52,300 క్వింటాళ్ల దాన్యం కొనుగోళ్లు జరగగా ఇంకా కల్లాలలో 68130 క్వింటాళ్ల దాన్యం ఉన్నదని, యాదాద్రి జిల్లాలోని చౌటుప్పల్, నారాయణ్ పూర్ మండలాలలో గత సంవత్సరం కంటే ఈసారి రెండింతలు ఎక్కువ దిగుబడి వచ్చిందని,ఇప్పటివరకు 2,36,215 క్వింటాళ్లు సేకరించగా ఇంకా సేకరించాల్సి ఉంది. అనుకున్న దానికంటే ఎక్కువ రెట్లు దాన్యం దిగుబడి పెరగడానికి తోడు హమాలీలు, లారీల కొరతతో పాటు ఈ ప్రాంతంలోని కొన్ని మిల్లులు బ్లాక్ లిస్టులో ఉండడం నిలువ సామర్థ్యం ఉన్న గోదా ములు లేకపోవడంతో కొనుగోళ్లలో జాప్యం జరుతుందని అది కారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ హమాలీలలకు ప్రభుత్వం చెల్లించే కూలీకి అదనంగా ఇంకొంత తాను హమాలీలకు చెల్లించే రూ.10.20 లక్షలు తాను సొంతంగా చెల్లిస్తానని అదికారులకు హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి మండలంలో గోదాముల ను పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. మునుగోడులో 2 లక్షలు, నాంపల్లి లో 1 లక్ష, నారాయణ్ పూర్ లో 2 లక్షలు, చౌటుప్పల్ లో 4 లక్షల క్వింటాళ్ల చొప్పున 9 లక్షల క్వింటాళ్ల దాన్యం నిలువ చేసే గోదాముల నిర్మా ణాలకు అంచనాలు రూపొందించాలని అదికారులకు ఆదేశిం చారు. అదేవిదంగా ఇక్కడ పండిన దాన్యాన్ని ఇక్కడి గోదాముల్లోనే నిలువచేసుకునే విదంగా చూడాలన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఇబ్బందులు కులుగకుండా మండలం యూనిట్ గా తీసుకుని పంటలు దిగుబడిని అంచనా వేసి ముందస్తుగా చర్యలు తీసుకునే విదంగా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో నల్గొండ అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ, శ్రీనివాస్, డీఆర్డీఓ నల్గొండ శేఖర్ రెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, యాదాద్రి డీసీఓ, నల్గొండ ఇన్ చార్జి డీసీఓ, సివిల్ సప్లై అదికారులు , అన్ని మండలాల ఎమ్మార్వోలు, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ అదికారులు, ఆయా మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బీజేపీ తోడు దొంగల పార్టీ

**కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం**

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి**



కాంగ్రెస్, బీజేపీ తోడు దొంగల పార్టీ అని బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటి పర్తి జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగిత్యాల జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు. విద్యాసాగర్ రావు, సమన్వయ కర్త, జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ దావ వసంత సురేశ్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ శీలం ప్రియాంక ప్రవీణ్, మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, వైస్ ఛైర్పర్సన్ మున్న కౌన్సిలర్స్, సర్పంచులు వివిధ గ్రామాల సమన్వయ కర్తలు, బీ ఆర్ ఎస్ పార్టీ సమన్వయ కర్తల కార్యక్రమ సమావేశంలో ఆయన పాల్గొనీ, మాట్లాడారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలను పక్కదోవ పట్టాలని కాంగ్రెస్ పార్టీ పెట్రోల్ డీజిల్ అంటూ ధర్నాలు చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ పైన వ్యాట్ 10 శాతం తగ్గించాలని, రాష్ట్రంలో ఆటో కార్మికుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు.బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కెసిఆర్ సూచనలకు అనుగుణంగా సభ్యత్వ నమోదు చేపడుతున్నట్లు వెల్లడించారు.దశాబ్ద కాలంగా బీ ఆర్ ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రస్తుత ప్రభుత్వం వైఫల్యాలు వివరిస్తూ, పార్టీ బలోపేతం కోసం కృషి చెయ్యాలన్నారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా, పార్టీ బలోపేతం కోసం కృషి చేసే ప్రతి ఒక్కరిని సభ్యత్వ నమోదు చేయాలన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి దశాబ్ద కాలంగా మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ దావా వసంత సురేష్ కృషి చేశారన్నారు. జగిత్యాలలో స్వార్థ ప్రయోజన రాజకీయాలతో పార్టీ వీడే పరిస్థితి వస్తుందని ఊహించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో వివక్షకు గురి కావడంతో,తెలంగాణ రాష్ట్ర పునర్ వైభవం కేసీఆర్ తోనే సాధ్యమని బీ ఆర్ ఎస్ లో చేరానని జీవన్ రెడ్డి అన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీ లో అవకాశం ఇచిన కెసిఆర్ కు రుణ పడి ఉంటానని అన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ కల సాకారం అయిందన్నారు. దశాబ్ద కాలం కేసీఆర్ రైతుబంధు, కళ్యాణ లక్ష్మి, నీటి వనరుల సౌకర్యం కల్పించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారు. పంచాయతీ సమితి అధ్యక్షుడిగా ప్రతిపక్ష పార్టీ లో ఉండి పోరాటం చేస్తున్నట్లు వివరించారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. రెండు పడవల పై ప్రయాణం చేసే వారు తాత్కాలిక లాభం పొందినా, వారి భవిషత్ ఎటు కాకుండా పోతారని ఎమ్మెల్యే పై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. కెసిఆర్‌కు తనపై అభి మానంతో జగిత్యాలకు వచ్చారన్నారు. విద్యార్థులు, యువత, మహిళలు అసంతృప్తి తో ఉన్నారని, పెట్రోల్, డీజిల్ పై దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో వ్యాట్ పన్నులు విధిస్తున్నారన్నారు. పెట్రోల్, డీజిల్ పెంపు పై పోరాటం చేయడంతో పాటు ప్రజల పై భారం తగ్గించేందుకు వ్యాట్ పది శాతం తగ్గించుకోవాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు నెలకు వెయ్యి ఇస్తామని చెప్పి మరిచారని, క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ లో జరుగుతున్న అన్యాయంపై వివరిస్తూ, సభ్యత్వ నమోదు చేయాలన్నారు. రెండేళ్లు కష్టపడుదామని, పదేళ్లు అధికారంలో ఉందామని ఉత్తేజ పరిచారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ జెండా ఎగుర వేస్తామన్నారు.మాజీ ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు మాట్లాడుతూ బీ ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఆన్లైన్ పద్ధతిలో నిర్వహించనున్నారు.తెలంగాణ సాధన కోసం కేసీఆర్ ఉద్యమం వివరిస్తూ యువతకు బీ ఆర్ ఎస్ లో అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు చేయించాలి. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజల ఇబ్బందులు తెలియజేస్తూ, చైతన్యం కల్పించాలన్నారు. గ్రామాల్లో ప్రశ్నించే వారిపై పోలీసులు కేసులు నమోదు చేస్తూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పాలనలో ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. బీ ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ నమోదులో జగిత్యాలకు మొదటి స్థానంలో నిలపాలని పిలుపునిచ్చారు.అధికార పక్షాన్ని వీడి ప్రజల పక్షాన నిలబడేందుకు జీవన్ రెడ్డి పార్టీలోకి రావడంతో పార్టీకి మరింత బలం చేకూరిందని అన్నారు.కేసీఆర్ అభిమానులు, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో సభ్యత్వ నమోదు చేపట్టాలన్నారు. రెండేళ్ల తర్వాత కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని, క్రమశిక్షణతో, పార్టీ సభ్యత్వ నమోదుకు కృషి చేయాలన్నారు. రైతులకు అండగా నిలుస్తూ, రైతు ల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తోందన్నారు. పనిచేసే కార్యకర్తలు, నాయకులకు తగిన గుర్తింపు లభిస్తుంది అని భరోసా ఇచ్చారు.సమన్వయంతో అందరూ కలిసి గతంలో చేసిన సభ్యత్వం కన్నా అధికముగా చేయాలని అన్నారు. కాంగ్రెస్ ను గద్దె దించేందుకు కలిసికట్టుగా పనిచేస్తూ, కెసిఆర్ ను మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసేందుకు అందరూ కష్టపడి పని చేయాలన్నారు. ప్రతి కార్యకర్తకు జీవిత బీమా సౌకర్యం కల్పించే దిశగా ఆలోచించాలని పలువురు అభిప్రాయపడ్డారు. కష్టపడి జగిత్యాల జిల్లాను మొదటి స్థానంలో నిలుపుదామని అన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఆర్డీవో



**నాగిరెడ్డి పేట మండలం మే 26:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డి పేట మండలంలోని తాండూర్ , రాఘవపల్లి వడ్ల కొనుగోలు కేంద్రాలను మంగళవారం రోజున ఆర్డీవో సందర్శించారు . వడ్లను కొనుగోలు చేసిన తర్వాత ధాన్యం సేకరణ యాప్ లో క్రమం తప్పకుండా నమోదు చేయాలని సెంటర్ ఇన్చార్జిలకు ఆదేశించారు. అనంతరం తాండూరు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులకు భరోసానిస్తూ లారీల సమస్యలను తీర్చే విధంగా చర్యలు తీసుకురామని రైతులకు తెలిపారు . రైతులకు కొనుగోలలో ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా ప్రతి ధాన్యం గింజాను పనులు చేస్తామని తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్వో బిక్షపతి , కార్యదర్శులు , ఇన్చార్జిలు , రైతులు తదితరులు పాల్గొన్నారు .

## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ సంక్షేమ శాఖ అధికారి



**మెదక్ జిల్లా మే 26: (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నూతన బిసి సంక్షేమ శాఖ అధికారిగా కే. ఉపేందర్ నూతన బిసి సంక్షేమ శాఖ అధికారిగా కే. ఉపేందర్ మెదక్ జిల్లా కు కమీషనరేట్ నుంచి బదిలీ పై వచ్చారు. కలెక్టరేట్ క్యాంప్ ఆఫీసులో జిల్లా కలెక్టర్ కు పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ప్రజలకు మెరుగైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ఆపత్కాలంలో ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్)

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం.ఉజ్వల్ రెడ్డి**



**జహీరాబాద్/టౌన్: మే 26(తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఆదర్శనగర్ కాలనీ డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి నివాసంలో సోమవారం జహీరాబాద్ నియోజకవర్గం చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారుడికి సీఎం రిలీఫ్ ఫండ్(సీఎం ఆర్ఎఫ్) చెక్కును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేసి ఈ పథకం ద్వారా మరిన్ని వ్యాధులకు ఉచిత చికిత్సను అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు.ఈ సహాయ నిధి చెక్కుల మంజూరు కై కృషి చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లకు,సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ,డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి లకు చెక్కులు పొందిన లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో,మున్సిపల్ చైర్మన్ యూనస్ సీడీసీ ఛైర్మెన్ మొబిన్ మున్సిపల్ కౌన్సిలర్స్ జంగీర్ జమీల్ నిజాం,మాడ్జి సర్పంచ్ అర్షజాద్ జమా పటేల్ సీనియర్ నాయకులు,పట్లోళ్ళ. శ్రీకాంత్ రెడ్డి 27వార్డు ఇంచార్జ్ జగదీష్ గుప్తా కొత్తూరు మాజీ సర్పంచ్ జగదీష్ రాజు అశ్విన్ జహీర్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఎలాంటి అధైర్యం పడవద్దు

**ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ జిల్లా మే 26: (తెలంగాణ పాణి ప్రతినిధి)**



మంగళవారం వరకు 2,65,639.880 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ,54,885 మంది రైతుల నుండి కొనుగోలు చేసి 38,402 మంది రైతుల అకౌంట్లో 423,52 కోట్ల రూపాయలు జమ చేశామని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన అధికారులు పనిచేస్తున్నారని, ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం, కొనుగోలు సంస్థలు, రైస్ మిల్లర్లు, రవాణా విభాగాలు సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలిస్తూ, లోడింగ్--అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. వర్షాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. అవసరమైన టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైతే అదనపు కేటాయింపులు కూడా చేపడుతున్నామని తెలిపారు. ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించడం, లారీలు.. ఇతర రవాణా వాహనాలను సమృద్ధిగా అందుబాటులో ఉంచడం, రైతులకు తాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, 24 గంటల పాటు అధికారులు అందుబాటులో ఉంటూ ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేస్తున్నామని, జిల్లా యంత్రాంగం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహిస్తున్నదని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు మరింత వేగవంతం చేయాలి

- **రైస్ మిల్లుల వద్దా ధాన్యం 24 గంటల్లో అన్లోడింగ్ చేయాలి**
- **ఇందిరమ్మ ఇండ్లు వేగవంతంగా పూర్తి చేయాలి**
- **జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్**

**జగిత్యాల: మే 26 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం కుస్థాపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ఇందిరమ్మ ఇండ్లను ప్రజావాణి ఫిర్యాదులను ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా కొనుగోలు ప్రక్రియను కొనసాగించి 10 రోజుల్లో కొనుగోళ్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కేంద్రాలలో హమాలీలు తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యం లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి లారీలను ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. అలాగే ట్రక్ షీట్ నమోదు, ట్యాబ్ ఎంట్రీలు వంటి అన్ని డాక్యుమెంటేషన్ పనులను సమయానికి పూర్తి చేయాలని,ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో అనంతరం రైస్ మిల్లులను తనిఖీ చేసి మిల్లర్లు హమాలీల సంఖ్య పెంచాలని ధాన్యం తో వచ్చిన లారీలను



24 గంటల్లోగా అన్లోడ్ అయ్యే విధంగా చూడాలని రైస్ మిల్లర్లు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని ధాన్యం కొనుగోళ్లు సజావుగా, వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ధాన్యం అన్లోడింగ్ లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.పారదర్శకత పాటించడంతో పాటు రైతులకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ధాన్యం కొనుగోలు సమయంలో తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పరిశీలించాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను హెచ్చరించారు.అదేవిధంగా గ్రామంలోని నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా చేయాలని అధికారులకు ఆదేశించారు. మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం నిర్మించుకునే ప్రతి ఇంటికి తెలంగాణ ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెనుకబడి ఉన్నట్లయితే వేగవంతం పెంచాలని అధికారులకు ఆదేశించారు. గడువులోపు వారికి కేటాయించి టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం పలు మార్కింగ్, బెస్మెంట్, స్లాబ్ లెవెల్ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ఇళ్ల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి గృహప్రవేశం చేసుకోవాలని కోరారు.అనంతరం ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకున్న ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా ఫీల్డ్ పై పరిశీలించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యలకు పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీకాంత్, ఎంపివో, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, కేంద్రల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చడం లక్ష్యం

- **రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
- **నర్సింగాపూర్ గ్రామంలో కేంద్రీయ విద్యాలయం కొరకు స్థల పరిశీలన**

**జగిత్యాల: మే 26 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జగిత్యాల జిల్లాలో ఏర్పాటు చేయనున్న కేంద్రీయ విద్యాలయం కొరకు స్థలాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్దులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన కేంద్ర విశ్వవిద్యాలయం కొరకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ లతో కలిసి స్థల పరిశీలన చేయడం జరుగిందని అన్నారు. దానిలో భాగంగా కేంద్రీయ విద్యాలయం నిబంధనల మేరకు జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామ పరిధిలో గల వాలంతరి రైతులకు సంబంధించిన పరిశోధనలకు సంబంధించిన ప్రత్యేక వ్యవసాయ క్షేత్రంలో రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యేకంగా కేంద్రీయ విద్యాలయం కొరకు స్థలం కావాలని జిల్లా మంత్రిగా నివేదించడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కూడా ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించడం జరిగిందని అన్నారు. జగిత్యాలకు మంజూరైన కేంద్రీయ విద్యాలయానికి నర్సింగాపూర్ శివారులోని సర్వే నెంబర్ 437లో స్థలం కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. ఇందులో



భాగంగా ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆలోచన చేసి ముందుకు సాగుతున్నారని మంత్రి తెలిపారు. జగిత్యాలకు మంజూరైన కేంద్రీయ విద్యాలయాన్ని నర్సింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ఇందుకోసం 6 ఎకరాల స్థలాన్ని సర్వే నెంబర్ 437లో కేటాయిస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే రూ. 33 కోట్లతో ఐటిఐ, ఈ ఏటీసీ సెంటర్ ను ఇక్కడ ఏర్పాటు చేశామని వృద్ధ ఆశ్రమం సైతం ఇక్కడే ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుతో ఈ ప్రాంతం ఎడ్యుకేషన్ హబ్ గా మారుతుందని తెలిపారు.చల్ గల్ లోని వ్యవసాయ పరిశోధనకు సంబంధించిన వాలంతరీ భూములను 12 ఎకరాలు కేంద్రీయ విద్యాలయానికి, యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కి కేటాయించడం జరిగిందని వివరించారు. కేంద్రీయ విద్యాలయానికి రెండు ఎకరాల స్థలం సరిపోదని వివాదం నేపథ్యంలో నర్సింగాపూర్ లో ప్రభుత్వ భూమి కేటాయిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర రైతుల ప్రయోజనాల కోసం చల్ గల్ మరిన్ని వ్యవసాయ పరిశోధనలు జరగాల్సిన నేపథ్యంలో వ్యవసాయ పరిశోధనల భవిష్యత్తు అవసరాల కోసం అక్కడి భూములను అంతకు మించి కేటాయించే అవకాశం లేదని తెలిపారు.నర్సింగాపూర్ భూముల ప్రతిపాదనలు జిల్లా అధికారుల ద్వారా కేంద్రీయ విద్యాలయ అధికారులకు ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని ఎందుకు నిజామాబాద్ ఎంపీ అరవింద్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. జగిత్యాల టి ఆర్ నగర్ నర్సింగాపూర్ శివారులో అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ దగ్గర సర్వే నంబర్ 437 లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు స్థల పరిశీలన చేసినట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ మేరకు స్థల పరిశీలన చేయడం జరిగిందని చేపట్టనున్న పాఠశాల నిర్మాణానికి అవసరమైన అన్ని సదుపాయాలను సమగ్రంగా ప్రణాళికాబద్ధంగా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, జగిత్యాల రూరల్ తహసీల్దార్ హకిమ్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ కొప్పుల ఈశ్వర్

- **నోరు ఉందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దు**
- **పజల మధ్య ఉంటున్న ప్రజాప్రతినిధిని నేను**
- **మాజీ మంత్రి కొప్పుల పై మంత్రి అడ్లూరి ఫైర్**

**ధర్మారం :మే 26 (తెలంగాణ వాణి )**
నోరు ఉందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ప్రజల కోసం పనిచేస్తున్న తనపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండిపడ్డారు. పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని మంగళవారం పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గున్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. పెట్రోల్ డీజిల్ ధరల పెరుగుదలతో సామాన్యులపై మోయలేని భారం పడుతుందని ఆయన అన్నారు. గత బారాస ప్రభుత్వ హయాంలో సంక్షేమాన్ని మరిచి పోయారని మంత్రి అడ్లూరి అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాభవన్ నిర్మాణం చేసుకుంటే కేటీఆర్ హరీష్ రావులు జన్వాడలో ఫామ్ హౌస్ నిర్మాణం చేసుకున్నారని




మంత్రి అన్నారు. బారాస ప్రభుత్వ హయాంలో సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ ఏనాడు విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేయలేదన్నారు. వారి పదేళ్ల పాలనలో సంక్షేమానికి ఒక్క వసతి గృహం నిర్మించలేదని ఎద్దేవ చేశారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తనపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని ఎన్నికల ముందు ఇచ్చిన హామీమేరకు ధర్మారం మండలంలోని మిగులు భూములను పేదలకు పంపిణీ చేస్తామని మంత్రి తెలిపారు. ఇప్పటికే ధర్మారం మండలం బొమ్మరెడ్డిపల్లిలోని 79 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జాదారుల కబంధహస్తాల నుండి విడిపించామని నర్సింగాపూర్ లో అనర్హులవద్ద ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసు కొని పేద ప్రజలకు పంపిణీ చేస్తామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. 2023 ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రజాప్రతినిధిగా నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల కోసం పనిచేస్తున్నానని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తనపై వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారని ప్రజల పక్షాన ఉన్నతనపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్న ఈశ్వర్ కు హితబోధ చేస్తున్నానని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.అనంతరం తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్ లు ఎల్ రూప్లా నాయక్, అరిగే లింగయ్య, మాజీ ఎంపీపీ కొడారి హనుమయ్య, జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు, ఏ ఎం సి మాజీ వైస్ చైర్మన్ పి రాజేశం గౌడ్, వివిఎస్ మాజీ చైర్మన్ దేవి జనార్ధన్, నాయకులు దాగేటి ఉదయ్, ఏదుల్ల అంజయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు అషోద అజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సోగాల తిరుపతి, ఓరెమ్ చిరంజీవి, దేవి లావణ్య,ఏఎంసీ డైరెక్టర్లు కాంపల్లి రాజేశం, ఈదుల శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్, గంధం మైపాల్, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ నగర్ ప్రజలకు తాగునీటి సమస్య నుంచి శాశ్వత పరిష్కారం!

**కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్**

**కొత్తగూడెం, మే 26 (తెలంగాణ వాణి)**
కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్, భగత్‌సింగ్‌నగర్ ప్రజలకు తాగునీటి సమస్యల నుంచి శాశ్వత ఉపశమనం కల్పించే దిశగా కీలక చర్యలు కొనసాగుతున్నాయని కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ పేర్కొన్నారు. మంగళవారం ఈ క్రమంలో ఏర్పాటు చేసిన మూడు నూతన బోర్లను కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో కొత్తగూడెం పట్టణ అభివృద్ధికి మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా 12వ డివిజన్, భగత్‌సింగ్‌నగర్ ప్రజలకు తాగునీటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కార చర్యలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. అలాగే "ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తానని ప్రజాసేవే నా ధ్యేయం" అని మేయర్ మూడ్ గణేష్ హామీ ఇచ్చారు. చాలా కాలంగా నీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో అత్యంత వేగంగా స్పందించి మూడు కొత్త బోర్లను ఏర్పాటు చేయించిన మేయర్ గణేష్ పై డివిజన్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించే నాయకత్వం అరుదుగా కనిపిస్తుందని, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారం, మేయర్ గణేష్ ప్రత్యేక చొరవతో తమ సమస్యకు తక్షణ పరిష్కారం లభించిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ టౌన్ అధ్యక్షుడు కే. జమలయ్య , 12వ డివిజన్ కార్పొరేటర్ నాగలక్ష్మి , సీనియర్ నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు , 11వ డివిజన్ సిపిఐ నాయకులు భవాని ప్రసాద్ , 12వ డివిజన్ సిపిఐ నాయకులు సాంబ , 53వ డివిజన్ సిపిఐ పార్టీ కార్పొరేటర్ బండి నరసింహారావు, 49వ డివిజన్ సిపిఐ పార్టీ కార్పొరేటర్ విజయ్ కుమార్, 12వ డివిజన్ భగత్‌సింగ్‌నగర్ ప్రజలు, కొత్తగూడెం కార్పొరేషన్ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



# రేపే బక్రీద్ పర్వదినం

### రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి

**కొత్తగూడెం, మే 26 (తెలంగాణ వాణి)**



రేపు బక్రీద్ పండుగ జరుపుకోవడం జరుగుతుందని, రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా ముస్లిం సోదరులందరికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నయీమ్ ఖురేషి మాట్లాడుతూ ఓల్డ్ డిపో బైతుల్లాహ్ మసీదులో పండుగ నమాజు ఉదయం 6.30 గంటలకని, కొత్తగూడెం ఈద్ గాహ్ లో ఉదయం 7.30 గంటలకని అదేవిధంగా నియోజకవర్గంలోని మసీదులు, ఈద్ గాహ్ లలో ఉదయం 9 గంటల లోపే బక్రీద్ నమాజు జరుగునని ఎండ తీవ్రతను గమనించి ప్రజలు సకాలంలో నమాజ్ కు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఆర్ఎంకు వినతి పత్రం ఇచ్చిన బిఆర్ఎస్ నాయకులు



**కరీంనగర్ మే 26 (తెలంగాణ వాణి)**

వడ్ల కొనుగోలు పై ప్రశ్నించేందుకే ఓ ఆర్టిసి డ్రైవర్ పై వేటు వేయడాన్ని ఖండించారు మాజీ మంత్రులు గంగుల కమలాకర్,జీవన్ రెడ్డి.జగిత్యాల ఆర్టీసి డ్రైవర్ ను విధుల నుండి తొలగించ డాన్ని నిరసిస్తూ మంగళవా రం మాజీ మంత్రులు గంగుల కమలాకర్,జీవన్ రెడ్డిల ఆధ్వర్యంలో గులాబీ శ్రేణులు ఆందోళనబాట పట్టారు. తొలగించిన ఆర్టీసి డ్రైవర్ ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలంటూ ఆర్టీసి ఆర్ఎంకు వినతి పత్రాన్ని అందించా రు.ప్రజా పాలన ప్రభుత్వ మంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ పాలన కొన సాగిస్తుందని గంగుల అన్నారు.ధాన్యం కొనుగోలు అంశంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఆర్టీసీ డ్రైవర్ అశోక్ సస్పెన్షన్ దుర్మార్గమ న్నారు.సస్పెండ్ చేసిన ఆర్టీసీ డ్రైవర్ అశోక్ కు బి.అర్.ఎస్ పార్టీ అండగా ఉంటుందన్న గంగుల.డ్రైవర్ సస్పెన్షన్ ఎత్తివేసే వరకు అవసరమైతే అర్.ఏం కార్యాలయం ముందు బైఠాయిస్తామని హెచ్చరించారు.ప్రభుత్వాన్ని ప్రశ్నించినంత మాత్రాన డ్రైవర్ అశోక్ సస్పెన్షన్ చేయడం సరికాదన్నారు. బి.అర్.ఎస్ పార్టీ అధికారం లోకి వచ్చాక తాత్కాలిక డ్రైవర్ గా ఉన్న అశోక్ ను పర్మినెంట్ డ్రైవర్ గా ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామి ఇచ్చారు.

# గ్రామీణ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక విద్య అందించడం లక్ష్యం

### ఏ ఐ , రోబోటిక్స్ రంగాల్లో విద్యార్థులు రాణించేలా ప్రత్యేక శిక్షణ

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి: మే,26(తెలంగాణ వాణి ప్రతినిధి )**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , రోబోటిక్స్ డిజిటల్ నైపుణ్యాల అభివృద్ధికి నిర్వహించిన "సూపర్ సమ్మర్ కంప్యూటర్, ఏ ఐ,రోబోటిక్స్ లెర్నింగ్ ప్రోగ్రామ్" ఎంతో దోహదపడిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.టి-ఫైబర్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఏప్రిల్ 27 నుండి మే 26 వరకు నెల రోజులపాటు మంథని, పెద్దపల్లి, రామగుండం, సుల్తానాబాద్ కేంద్రాలలో నిర్వహించగా, మొత్తం 312 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి కేంద్రంలో ఆరు రోజుల పాటు కంప్యూటర్, ఏ ఐ , రోబోటిక్స్ డిజిటల్ స్కిల్స్ పై ప్రత్యేక తరగతులు నిర్వహించినట్లు పేర్కొన్నారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన "పెద్దపల్లి జిల్లా రోబోటిక్స్ స్టూడెంట్ షోకేస్ 2026" లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభ అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని నాలుగు ప్రాంతాల నుండి ఎంపికైన విద్యార్థులు తమ ప్రాజెక్టులు, రోబోటిక్స్ నమూనాలు, ఏ ఐ ఆధారిత వినూత్న ఆలోచనలు డిజిటల్ స్కిల్స్ ప్రజెంటేషన్లు ప్రదర్శించి ఆకట్టుకున్నారని పేర్కొన్నారు.భవిష్యత్తు సాంకేతికత ఆధారిత ప్రపంచంగా మారుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ఆధునిక సాంకేతిక విద్యలో ముందుండాలని కలెక్టర్ ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో సృజనాత్మకత, సమస్యల పరిష్కార సామర్థ్యం సాంకేతిక అవగాహన పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.విద్యార్థులు చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యాలపై దృష్టి సారించి భవిష్యత్తులో, రోబోటిక్స్, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో రాణించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సర్టిఫికెట్లు మెమెంటోలు అందజేసి సత్కరించారు.జిల్లా పరిపాలన అధికారులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు ఆహ్వానిత అతిథులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఫ్యాకల్టీ దరఖాస్తులకు ఆహ్వానం

**హసన్ పర్తి, మే26 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని హసన్‌పర్తి, వేలేరు, వంగర, నెక్కొండ, కొడకండ్ల, బండారుపల్లి గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ఖాళీగా ఉన్న వివిధ సబ్జెక్టుల అధ్యాపకుల నియామకానికి జూన్ 3న డెమో నిర్వహించనున్నట్లు గురుకుల సొసైటీ కన్వీనర్ రామారావు తెలిపారు.ఈ డెమో ఎర్రగట్టుగుట్ట హసన్‌పర్తి పాఠశాల, కళాశాలలోనిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, సంస్కృతం, ఫిజికల్ సైన్స్, బయాలజీ, సోషల్ సైన్సెస్, మాథ్స్ (ఇంటర్), బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్ తదితర సబ్జెక్టులను బోధించేందుకు అనుభవజ్ఞులైన అధ్యా పకులు కావాలని తెలిపారు.వివిధ పాఠశాలలు, కళాశాలల్లో ఉన్న ఖాళీల ఆధారంగా అభ్యర్థుల బోధనా అనుభవం, ప్రతిభను పరిశీలించి నియామకాలు చేపడతామని వెల్లడించారు.ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 31వ తేదీ లోపు తమ దరఖాస్తులను సమీప గురుకుల పాఠశాలలో లేదా ఎర్రగట్టుగుట్ట హసన్‌పర్తి పాఠశాల, కళాశాలలో సమర్పించాలని ఆయన సూచించారు.

# పొడి దుక్కుల్లో పత్తి విత్తొద్దు.. పంట వ్యర్థాలను తగలబెట్టొద్దు

### ఇల్లందు సహాయ వ్యవసాయ సంచాలకులు జి.లాల్ చంద్

**టేకులపల్లి,మే 26 (తెలంగాణ వాణి)**

ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ప్రారంభ సూచనలు మరియు కత్తెర కార్తె తీవ్ర ఉష్ణోగ్రతల నేపథ్యంలో రైతులు తొందరపడి పత్తి పంటను పొడి దుక్కుల్లో విత్తవద్దని ఇల్లందు సహాయ వ్యవసాయ సంచాలకులు జి.లాల్ చంద్ శాస్త్రీయంగా విశ్లేషించారు.అదేవిధంగా,పొలాల్లో మిగిలిపోయే పంట అవశేషాలను (వ్యర్థాలను)తగులబెట్టడం వల్ల భూసారం శాశ్వతంగా దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్డులోని ఆధునిక 'రైతువేదిక' భవనంలో రైతులకు నిర్వహించిన మండల స్థాయి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సదస్సుకు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి రైతులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సదస్సులో ఏడీఏ జి.లాల్ చంద్ మాట్లాడుతూ టేకులపల్లి మరియు పరిసర ప్రాంతాలలో ప్రస్తుతం గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని,ఇప్పటివరకు భూమి చల్లబడేలా తగినంత వర్షపాతం నమోదు కాలేదని స్పష్టం చేశారు.ఇటువంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో లాభాల కోసం తొందరపడి పొడి దుక్కుల్లో పత్తి విత్తనాలు వేస్తే మొలక శాతం తీవ్రంగా దెబ్బతింటుందని హెచ్చరించారు."ఒకవేళ భూమిలోని అరకొర తేమకు విత్తనం మొలకెత్తినప్పటికీ,ఎండల తీవ్రతకు ఆ మొక్కల ఎదుగుదల ప్రారంభ దశలోనే మందగిస్తుంది.ఆ తర్వాత క్రమంగా మొక్కలు ఎండిపోయి చనిపోయే ప్రమాదం ఉంది.దీనివల్ల రైతులు విత్తనాల కోసం పెట్టిన భారీ పెట్టుబడి పూర్తిగా వృధా అవుతుంది.మళ్లీ విత్తనాలు కొనుగోలు చేసి నాటాల్సి రావడం వల్ల రైతాంగంపై అదనపు ఆర్థిక భారం పడుతుంది"అని ఆయన వివరించారు. రైతులు పత్తి విత్తనాలు వేసే కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసుకోవడమే ఉత్తమమని ఏడీఏ సూచించారు. వాతావరణ శాఖ నివేదికల ప్రకారం స్థిరమైన, సమృద్ధిగా వర్షాలు కురిసిన తర్వాతే ఖరీఫ్ సాగు రంగంలోకి



దిగాలన్నారు. కనీసం 60 నుండి 70 మి.మీ వర్షపాతం నమోదై, భూమి లోపలి పొరల వరకు తగినంత తేమ ఏర్పడిన తర్వాతే పత్తి విత్తడం వల్ల 95 శాతానికి పైగా మొలక శాతం సాధించవచ్చని రైతులకు శాస్త్రీయంగా వివరించారు. పంట కోతల అనంతరం పొలాల్లో మిగిలిపోయే మొద్దులు, చెత్తాచెదారం మరియు ఇతర అవశేషాలను తగులబెట్టే అలవాటును రైతులు తక్షణమే మానుకోవాలని లాల్ చంద్ పిలుపునిచ్చారు. వ్యర్థాలను కాల్చడం వల్ల భూమి పైపొరల్లో ఉండే కెప్టెన్ పురుగులు, వానపాములు మరియు రైతుకు మేలు చేసే కోట్లాది సూక్ష్మజీవులు మంటల్లో కాలి బూడిదవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల కాలక్రమేణా భూమి నిస్సారంగా మారి, చవిటి నేలలుగా మారే ప్రమాదం ఉందన్నారు. వ్యర్థాలను కాల్చడానికి బదులుగా, రోటవేటర్ లేదా ట్రాక్టర్ సహాయంతో పొలంలోనే కలియదున్నాలని కోరారు. ఇవి కొద్దిరోజుల్లోనే కుళ్ళిపోయి భూమికి మేలు చేసే సేంద్రియ కర్బనంగా మారుతాయని, తద్వారా రాబోయే పంటల్లో నాణ్యమైన దిగుబడి వస్తుందని తెలిపారు. భూసారాన్ని సహజసిద్ధంగా పెంచుకోవడానికి ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను రైతులు ఉపయోగించుకోవాలని ఏడీఏ కోరారు. ప్రస్తుత తొలకరి వాతావరణంలో 50 శాతం రాయితీపై వ్యవసాయ శాఖ ద్వారా అందిస్తున్న జీలుగా, జనుము వంటి పచ్చిరొట్ట విత్తనాలను రైతులు సేకరించాలన్నారు. వీటిని తమ భూముల్లో చల్లుకుని, ఒక 40 రోజుల పాటు పెరిగిన తర్వాత పూత దశకు రాకముందే భూమిలోనే కలియదున్ని నీరు పెట్టాలని సూచించారు. ఇలా చేయడం వల్ల నేలలో నత్రజని, సేంద్రియ కర్బన శాతం పెరిగి రసాయన ఎరువుల (యూరియా,డీఏపీ) వినియోగం మరియు వాటిపై పెట్టే ఖర్చు 30 శాతం వరకు తగ్గుతుందని గణాంకాలతో సహా నిరూపించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టేకులపల్లి మండల వ్యవసాయ అధికారి (ఏవో)ఎన్.అన్నపూర్ణ మాట్లాడుతూ మండలంలోని రైతులకు అవసరమైన పచ్చిరొట్ట విత్తనాలు మరియు నాణ్యమైన పత్తి విత్తనాలు అందుబాటులో ఉంచామని, రైతులు నకిలీ విత్తనాలు నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేసి రశీదులు భద్రపరుచుకోవాలని కోరారు. అనంతరం వ్యవసాయ విస్తరణ అధికారులు(ఏఈఓ)శ్రావణి,విశాలలు క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన విత్తన శుద్ధి ప్రక్రియలను రైతులకు ప్రత్యక్షంగా చేసి చూపించారు. ఈ అవగాహన సదస్సుకు మండల పరిధిలోని ముత్యాలంపాడు, టేకులపల్లితో పాటు పరిసర గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గత కొద్దిరోజులుగా పత్తి విత్తనాలు ఎప్పుడు వేయాలనే అయోమయంలో ఉన్న తమకు, ఏడీఏ లాల్ చంద్ ఇచ్చిన శాస్త్రీయ వివరణ ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. సదస్సులో పాల్గొన్న పలువురు ప్రగతిశీల రైతులు మాట్లాడుతూ.."పొడి దుక్కుల్లో విత్తనాలు వేసి గతంలో నష్టపోయామని, ఈసారి అధికారుల సూచనల ప్రకారం 60-70 మి.మీ వర్షం పడేవరకు పత్తి విత్తే ప్రసక్తే లేదు" అని స్పష్టం చేశారు. అలాగే పంట వ్యర్థాలను తగులబెట్టడం వల్ల జరిగే నష్టాలను తాము పూర్తిగా గ్రహించామని,ఇకపై పొలాల్లో మంటలు పెట్టకుండా,పచ్చిరొట్ట ఎరువులను సాగు చేసి భూసారాన్ని కాపాడుకుంటామని సదస్సు వేదికగా రైతులు ఒక తీర్మానానికి రావడం విశేషం.ఇంతటి విలువైన సమాచారాన్ని సమయానికి అందించిన వ్యవసాయ అధికారులకు టేకులపల్లి మండల రైతాంగం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.

# విదేశీ వాణిజ్యాన్ని అందిపుచ్చుకునేలా రైతులకు తోడ్పాటును అందించాలి

- వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ అధికారులను కోరిన కలెక్టర్ ఇలా త్రిపాఠి
- కలెక్టరేట్‌లో మెగా ఎగుమతి ప్రోత్సాహక కార్యక్రమం

**నిజామాబాద్, మే 26 : (తెలంగాణ వాణి ప్రతినిధి)**

వ్యవసాయమే ప్రధాన ఆధారంగా ఉన్న నిజామాబాద్ జిల్లా రైతాంగానికి మరింత ప్రయోజనం కలిగేలా వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ద్వారా తోడ్పాటును అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను కోరారు. జిల్లా రైతాంగం తమ వ్యవసాయ ఉత్పత్తులను దేశ, విదేశాలకు ఎగుమతి చేసేలా వాణిజ్యపరంగా వారికి అనుసంధానం ఏర్పరచాలని అభిలషించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ( డీ.జీ.ఎఫ్.టీ), ఎ.పీ.ఈ.డీ.ఎ, జాతీయ పసుపు బోర్డు, నాబార్డు, ఇండియా పోస్ట్ ల సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఎగుమతి ప్రోత్సాహక కార్యక్రమం నిర్వహించారు. నూతన ఎగుమతిదారులను ప్రోత్సహించడం, ఎం.ఎస్.ఎం.ఈల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం, జిల్లాల స్థాయిలో ఎగుమతులను గణనీయంగా పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఈ-కామర్స్ ఎగుమతుల ప్రదర్శన, ట్రేడ్ కనెక్ట్ పోర్టల్, పసుపు, వరి, సోయాబీన్, మొక్కజొన్న, పత్తి తదితర పంటల మార్కెట్ వైవిధ్యీకరణ అంశాలపై డీ.జీ.ఎఫ్.టీ అధికారులు, వ్యవసాయ విశ్వవిద్యాలయ అధ్యాపకులు, శాస్త్రవేత్తలు విచ్చేసి, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. నాణ్యమైన, అధిక దిగుబడులను అందించే పంటల సాగు, సస్య రక్షణ చర్యలు, పంట ఉత్పత్తుల మార్కెటింగ్, విదేశాలకు ఎగుమతులు, ఎరువులు, క్రిమిసంహారక మందుల



వాడకం, సాగు నీటి యాజమాన్య పద్ధతులు తదితర అంశాల గురించి వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లా రైతాంగం సేద్యపు రంగంలో ఆధునిక విధానాలు, శాస్త్రీయ పద్ధతులను అవలంభిస్తూ ఆదర్శ రైతులుగా పేరు పొందారని అన్నారు. ముఖ్యంగా ఆర్మూర్ ప్రాంత రైతులు అత్యధిక విస్తీర్ణంలో పసుపు సాగు చేస్తారని, వ్యవసాయ ఉత్పత్తులు, నూతన వంగడాల విషయంలో అంకాపూర్ ప్రాంత రైతులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా రైతాంగానికి ఆధునిక పద్ధతులలో పంటల సాగుపై అవగాహన కల్పిస్తూ, విదేశీ వాణిజ్యంతో అనుసంధానం కలిగిస్తే ఈ ప్రాంత రైతులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని కలెక్టర్ ఆకాంక్షించారు. పురాతన, సంప్రదాయ పద్ధతుల స్థానంలో ఆధునిక సాగు విధానాలను తెలియజేయడం, కూలీల కొరతను అధిగమించేందుకు వీలుగా యంత్రీకరణను వినియోగించడం, మార్కెటింగ్ మెలుకువలు, పసుపు పంట నాణ్యతను పెంపొందించే ప్రాసెసింగ్ విధానాలపై తోడ్పాటును అందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ సూచించారు. ఈ దిశగా నిజామాబాద్ జిల్లాను ఎగుమతి కేంద్రంగా ప్రకటిస్తూ, పసుపు, వరి రైతులకు అవగాహన పెంపొందించేందుకు వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ మెగా ఎగుమతి ప్రోత్సాహక కార్యక్రమం నిర్వహించడం ఈ ప్రాంత రైతాంగానికి మేలు చేకూరుస్తుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. డీ.జీ.ఎఫ్.టీ ప్రాంతీయ సంచాలకులు ఎస్.ఎ.చవాన్ మాట్లాడుతూ, రైతులు తమ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలని అన్నారు. అప్పుడే వారికి గణనీయమైన లాభాలు సమకూరడంతో పాటు విదేశీ మారకద్రవ్యం పెరిగి రూపాయి మారకం బలపడుతుందని, ఇది ఒక రకంగా దేశానికి సేవ చేసినట్లు అవుతుందని సూచించారు. ప్రస్తుతం తెలంగాణ నుండి ఔషధాలు, ఇంజినీరింగ్ విడి భాగాలు ఎక్కువగా విదేశాలకు ఎగుమతి జరుగుతున్నాయని, ఇదే కోవలో పసుపు, వరి, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను కూడా అధిక మొత్తంలో ఎగుమతి చేయవచ్చని అన్నారు. ఫారిన్ ట్రేడ్ పాలసీని అనుసరిస్తూ విదేశీ ఎగుమతులకు ప్రభుత్వం తగిన రాయితీలు వర్తింపజేస్తూ, అనేక విధాలుగా ప్రోత్సహిస్తోందని అన్నారు. నేటి పరిస్థితుల్లో ఈ-కామర్స్ ప్రాధాన్యతను గుర్తెరిగి, అవగాహనను పెంపొందించుకోవాలని, తద్వారా తాము ఉంటున్న ప్రాంతం నుండే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమ ఉత్పత్తుల ఎగుమతులు, వ్యాపార లావాదేవీలు జరపవచ్చని సూచించారు. డీ.జీ.ఎఫ్.టీ ద్వారా జిల్లా రైతాంగానికి తగిన తోడ్పాటు అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు అధికారులు కేవీఎస్.శైలజ, ప్రత్యూష్, వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు విద్య, కే.జనార్ధన్ రెడ్డి, ఎ.పీ.ఈ.డీ.ఎ అధికారి నాయుడు, నాబార్డు డీ.జీ.ఎం ఎస్.ప్రవీణ్ కుమార్, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ సురేష్ కుమార్, జిల్లా ఉద్యానశాఖ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం

**కరీంనగర్:మే 26 (తెలంగాణ వాణి ప్రతినిది)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మే 25. నుండి 30.05.2026 వరకు" మహిళా వారోత్సవ కార్యక్ర మాలను జిల్లాలోని నగర పాలక సంస్థతో పాటు, (03) మునిసిపాలిటీల పరిధిలో ఘనంగా నిర్వహించడం జరుగుతున్నది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే దానిలో భాగంగా, మహిళల సామాజిక,ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు పరుస్తున్న నేపథ్యంలో, మహిళా సాధికారతకు ఈ కార్యక్రమాలు వేదికగా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా జి.స్వరూపా రాణి, ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా, కరీంనగర్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని నగరపాలక సంస్థతో పాటు,(03) మునిసిపాలిటీల పరిధిలో మొత్తం 126 డివిజన్లు,258 ఏరియా లెవల్ ఫెడరేషన్లు 7251 మహిళా సంఘాలు ఉండగా,వాటిలో 72,363 మంది మహిళా సంఘ సభ్యులు సభ్యత్వం కలిగి ఉన్నారు.మహిళల ఆర్థికాభివృద్ధి,స్వయం ఉపాధి,పొదుపు మరియు సామాజిక పురోగతికి మహిళా సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా "ఇందిరా మహిళా శక్తి" పథకం క్రింద మహిళా



సంఘాల సభ్యులకు, అలాగే 18 సంవత్సరాలు పైబడిన రేషన్ కార్డు కలిగిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరల" పంపిణి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది.జిల్లాలో అర్హులైన మహిళలకు గౌరవప్రదంగా చీరల పంపిణి జరిగే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయబ డినవి. జిల్లా వ్యాప్తంగా నగరపాలక సంస్థతో పాటు,(03) మునిసి పాలిటీల మొత్తం అవసరమై న చీరల సంఖ్య 1,46,610 కాగా,ఇప్పటివరకు 1,34,701 చీరలు జిల్లాకు చేరుకున్నాయి.గతంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో చొప్పదండి మునిసిపాలిటిలో 5566 చీరలను ముందే పంపిణి చేయడం జరిగినది, ఇంకా 11,909 చీరలు రావలసి ఉన్నది.మిగిలిన చీరలను కూడా త్వరితగతిన అందుబాటులోకి తీసుకు వచ్చి అర్హులైన ప్రతి మహిళ కు చీరల పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు.మంగళవారం 13 వ డివిజన్ మార్కండేయనగర్ లో జరిగిన చీరల పంపిణి కార్యక్రమంలో స్వరూపారాణి,ప్రాజెక్ట్ డైరెక్టర్,మెప్మా,కరీంనగర్ మాట్లాడుతూ ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్, కరీంనగర్ ఆదేశాల మేరకు నిన్నటి రోజు జిల్లాలోని నగరపాలక సంస్థతో పాటు, (02) మునిసిపాలిటీలలో చీరలను ప్రోటోకాల్ ప్రకారం మేయర్,మునిసిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు,కౌన్సిలర్లు మరియు ఇతర ప్రజాప్రతిని ధులు ద్వారా అన్ని మునిసి పల్ కమీషనర్ లు చీరల పంపిణి కార్యక్రమం ప్రారం భించడం జరిగినదని తెలి పారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పోరేటర్ తేల్ల లక్ష్మి,వార్డు ఆఫీసర్,డి.ఎం.సి, సి.ఓ.మరియు ఆర్.పి.లు పాల్గొన్నారు.ఇప్పటి వరకు మొత్తం 5310 ఇందిరమ్మ చీరలను 95 డివిజన్లు/వార్డులలో పంపిణి చేయడం జరిగినది.రాబోయే రోజుల్లో మిగిలిన చీరలను మహిళా సంఘ సభ్యులకు మరియు 18 సంవత్సరాలు పైబడిన అర్హులైన ప్రతి మహిళకు రేషన్ కార్డు ఆధారంగా పంపిణి చేయడం జరిగింది. మహిళల సంక్షేమం మరియు ఆత్మగౌరవాన్ని పెంపొందించ డమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్య క్రమాలను ప్రతి అర్హురాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కిశోర బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్, పోషకాహారంపై అవగాహన సదస్సు

### ముఖ్య అతిథిగా హాజరైన టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్

**టేకులపల్లి, మే 26 (తెలంగాణ వాణి)**

గ్రామీణ ప్రాంతాల్లోని కిశోర బాలికల భవిష్యత్తు,వారి సంపూర్ణ ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్ అన్నారు. మంగళవారం టేకులపల్లి సెక్టార్ పరిధిలోని టేకులపల్లి-2 అంగన్‌వాడీ కేంద్రంలో 'ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 డేస్ ప్రోగ్రామ్'ను ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ కేఎం.తార,సెక్టార్ సూపర్‌వైజర్ కె.అనురాధల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన సదస్సుకు సర్పంచ్ బోడ బాలు నాయక్, వార్డు సభ్యురాలు ఉష ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్



మాట్లాడుతూ మారుతున్న కాలంలో బాలికలు అన్ని రంగాల్లో రాణించాలంటే ముందుగా శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. ఈ క్రమంలోనే ఆర్బీఎస్కే హెల్త్ టీమ్ ప్రతినిధి గోపీలాల్ కిశోర బాలికలకు ప్రాణాంతక గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను అడ్డుకునే హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రాధాన్యతను వివరించారు. అలాగే గ్రామీణ బాలికల్లో ఎక్కువగా కనిపించే రక్తహీనత (ఎనీమియా)నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు.ఈ సదస్సులో సీడీపీఓ తార,సూపర్‌వైజర్ అనురాధలు మాట్లాడుతూ బాలికలు ఖరీదైన ఆహారం కాకుండా, స్థానికంగా తక్కువ ఖర్చుతో లభించే ఆకుకూరలు, కాయగూరలు, పండ్లను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా ఎక్కువ పోషక విలువలు పొందవచ్చని సూచించారు. సమాజంలో ఇంకా వేధిస్తున్న బాల్య వివాహాల దురాచారం వంటి సామాజిక అరిష్టాలపై బాలికలు అప్రమత్తంగా ఉండాలని, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు.



# థియేటర్ వివాదంలో రంగంలోకి చిరంజీవి

**హైదరాబాద్, మే 25:** తెలుగు చలనచిత్ర పరిశ్రమలో నిర్మాతలు, సింగిల్ స్క్రీన్ థియేటర్ల యజమానుల మధ్య కొనసాగుతున్న వివాదం ఇప్పుడు కీలక మలుపు తిరిగింది. కలెక్షన్లలో వాటా పద్ధతి అయిన 'పర్సంటేజ్ సిస్టమ్' అమలుపై రెండు వర్గాల మధ్య విభేదాలు మరింత తీవ్రమవడంతో పరిశ్రమలో పెద్దదిక్కుగా భావించే మెగాస్టార్ చిరంజీవి స్వయంగా రంగంలోకి దిగినట్లు సమాచారం. తెలంగాణ ఎగ్జిబిటర్ల అసోసియేషన్ ప్రతినిధులు త్వరలో చిరంజీవిని ఆయన నివాసంలో కలవనున్నట్లు తెలుస్తోంది. ఈ భేటీపై ప్రస్తుతం సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ప్రస్తుతం మల్టీప్లెక్స్ థియేటర్లలో కలెక్షన్ల ఆధారంగా పర్సంటేజ్ షేరింగ్ విధానం అమలులో ఉండగా, సింగిల్ స్క్రీన్ థియేటర్ల విషయంలో మాత్రం పాత ఫిక్స్‌డ్ రెంటల్ విధానమే కొనసాగుతోంది. ఇదే అంశంపై ఎగ్జిబిటర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఓటీటీ వేదికల ప్రభావం, విద్యుత్ ఛార్జీలు, నిర్వహణ ఖర్చులు భారీగా పెరగడంతో సింగిల్ స్క్రీన్ థియేటర్ల నిర్వహణ భారంగా మారిందని వారు చెబుతున్నారు. సినిమా హిట్ అయినా, ఫ్లాప్ అయినా ఒకే రకమైన అద్దె చెల్లించాల్సి రావడం వల్ల తీవ్ర నష్టాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న రెవెన్యూ షేరింగ్ విధానాన్ని తెలంగాణలో కూడా అమలు చేయాలని ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్నారు. ఇదే సమయంలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కిన భారీ చిత్రం 'పెద్ది' విడుదలకు సిద్ధమవుతుండటంతో ఈ వివాదం మరింత వేడెక్కింది. జూన్ 4న విడుదల కానున్న ఈ సినిమా నుంచే పర్సంటేజ్ విధానం అమలు చేయాలని తెలంగాణ ఎగ్జిబిటర్ల సంఘం పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో టికెట్ ధరల పెంపుపై కూడా ఎగ్జిబిటర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే థియేటర్లకు ప్రేక్షకుల సంఖ్య తగ్గుతోందని, అదనపు ధరలు విధిస్తే సాధారణ ప్రేక్షకులు మరింత దూరమయ్యే ప్రమాదం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. పరిశ్రమలో సమస్యలు వచ్చినప్పుడు ముందుండి స్పందించే వ్యక్తిగా చిరంజీవికి ప్రత్యేక గుర్తింపు ఉండటంతో, ఈ వివాదానికి ఆయన మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం లభించే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# నెట్‌ఫ్లిక్స్‌లో ధనుష్ కర

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'కర' సినిమా కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ అదిరిపోయే వార్త చెప్పింది. థియేటర్లలో సందడి చేసిన ఈ చిత్రం ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే మే 28 నుంచి స్ట్రీమింగ్ ప్రారంభం కానుందనే వార్తలు వినిపించగా.. తాజాగా ఈ మూవీ భాషల విషయంలో కూడా అధికారిక స్పష్టత వచ్చింది. కేవలం తమిళ ప్రేక్షకులకు మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులను దృష్టిలో పెట్టుకుని నెట్‌ఫ్లిక్స్ ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో అందుబాటులోకి తీసుకురానుంది. తమిళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో కూడా ఈ సినిమాను మే 28 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను సోషల్ మీడియా వేదికగా విడుదల చేయడంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. దర్శకుడు విఘ్నేష్ రాజా తెరకెక్కించిన ఈ చిత్రంలో ధనుష్ 'కరస్వామి' అనే లోకల్ దొంగ పాత్రలో కనిపించనున్నారు. తన కెరీర్‌లో మరో డిఫరెంట్ క్యారెక్టర్‌తో ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు ప్రయత్నించారు. సినిమా థియేటర్లలో విడుదలైనప్పుడు మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చినప్పటికీ.. ధనుష్ నటన, యాక్షన్ సన్నివేశాలు మంచి ప్రశంసలు అందుకున్నాయి.




# సర్జరీలపై అవికా గోర్ క్లారిటీ



సినీ పరిశ్రమలో అందం, ఫిట్‌నెస్‌కు ఎంతో ప్రాధాన్యత ఉండటంతో హీరోయిన్లపై తరచూ ప్లాస్టిక్ సర్జరీల ప్రచారం జరుగుతూనే ఉంటుంది. తాజాగా యంగ్ హీరోయిన్ అవికా గోర్‌పై కూడా ఇలాంటి రూమర్లు రావడంతో ఆమె వాటిపై ఘాటుగా స్పందిస్తూ పూర్తి క్లారిటీ ఇచ్చింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన అవికా గోర్ తన లుక్ గురించి వస్తున్న గాసిప్స్‌పై స్పందించింది. 'చిన్నారి పెళ్లికూతురు' సీరియల్ తర్వాత తన అందాన్ని మెయింటైన్ చేయడానికి ప్రత్యేక కాస్మోటిక్ ట్రీట్‌మెంట్లు తీసుకున్నారనే వార్తలపై ప్రశ్నించగా.. "నేను ఒక ట్రీట్‌మెంట్ తీసుకున్న మాట నిజమే. కానీ అది అందం కోసం కాదు. ముఖంపై వచ్చిన పింపుల్స్ తగ్గించుకోవడానికి మాత్రమే ట్రీట్‌మెంట్ తీసుకున్నాను. అది కూడా పెద్దగా పనిచేయలేదు" అని చెప్పింది. నటిగా కనిపించే తీరు కోసం అవసరాన్ని బట్టి పార్లర్‌కు వెళ్లేదానినని, కానీ ఎలాంటి పెద్ద సర్జరీలు చేయించుకోలేదని స్పష్టం చేసింది. "నేను ఏడేళ్ల వయసులోనే మేకప్ వేసుకోవడం ప్రారంభించాను. అందుకే చర్మాన్ని కాపాడుకోవడానికి ఎప్పుడూ సన్‌స్క్రీన్ వాడేదానిని. మా అమ్మకు ఇలాంటి విషయాలంటే అస్సలు ఇష్టం ఉండేది కాదు. చిన్న టాటూ వేసుకున్నా, హెయిర్ కట్ చేసినా కూడా టెన్షన్ పడిపోయేది. అలాంటప్పుడు నేను పెద్ద కాస్మోటిక్ సర్జరీలు ఎలా చేయించుకుంటాను?" అంటూ ప్రశ్నించింది. తన శరీరంలో వచ్చిన మార్పులకు కారణం బరువు తగ్గడం, పెరగడమేనని అవికా తెలిపింది. "చైల్డ్ ఆర్టిస్ట్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చి, వాళ్ల కళ్ల ముందే హీరోయిన్‌గా ఎదిగాను. నాకు చాలా త్వరగా బరువు పెరుగుతుంది, అలాగే తగ్గుతుంది కూడా. షూటింగ్ లేకపోతే తినడమే పని చేసేదానిని. వయసు పెరిగేకొద్దీ ప్రతి ఒక్కరిలో సహజంగానే మార్పులు వస్తాయి. కానీ నేను చిన్నప్పటి నుంచి అందరికీ తెలిసిన వ్యక్తిని కావడంతో, చిన్న మార్పు కనిపించినా సర్జరీలు చేశానని అనుకుంటున్నారు" అని చెప్పింది. అలాగే స్టార్ హీరోయిన్లు సమంత, రష్మిక మందన్నా, పూజా హెగ్డేలను చూసి తాను కూడా ఫిట్‌గా మారాలని ప్రేరణ పొందానని అవికా తెలిపింది. ప్రస్తుతం ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి పెట్టి బరువు తగ్గేందుకు కష్టపడుతున్నానని వెల్లడించింది.



# త్రిష 'లక్కీ ఛార్మ్'

సౌత్ సినీ పరిశ్రమలో స్టార్ హీరోయిన్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న త్రిష మరోసారి సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. కోలీవుడ్ స్టార్ హీరోలు అజిత్, విజయ్, సూర్య కెరీర్‌లలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో త్రిష హీరోయిన్‌గా నటించడం ఇప్పుడు అభిమానుల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. దీంతో "త్రిష లక్కీ ఛార్మ్" అంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. ఇటీవల ఓ అభిమాని చేసిన పోస్టు ప్రస్తుతం వైరల్‌గా మారింది. ప్రముఖ హీరోల బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో త్రిష హీరోయిన్‌గా నటించడాన్ని ప్రస్తావిస్తూ "వారి విజయాల వెనుక త్రిష మ్యాజిక్ ఉంది" అంటూ రాసుకొచ్చాడు. ఈ పోస్టును త్రిష తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేస్తూ హార్ట్ ఎమోజీతో స్పందించింది. దీంతో ఈ అంశం మరింత హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం తమిళనాడు ముఖ్యమంత్రి, కోలీవుడ్ స్టార్ హీరో విజయ్‌తో త్రిష నటించిన 'లియో' చిత్రం భారీ విజయాన్ని అందుకుంది. దర్శకుడు లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లు సాధించి విజయ్ కెరీర్‌లో అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రంగా నిలిచింది. అలాగే అజిత్ కుమార్ నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రంలో కూడా త్రిష కీలక పాత్ర పోషించింది. దర్శకుడు అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ అజిత్ కెరీర్‌లోనే పెద్ద హిట్‌గా నిలిచినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక చాలా కాలంగా సరైన విజయానికి ఎదురుచూస్తున్న సూర్య 'కరుప్పు' చిత్రంతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చాడు. తెలుగులో 'వీరభద్రుడు' పేరుతో విడుదలైన ఈ చిత్రంలో త్రిష లాయర్ ప్రీతి పాత్రలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమా కూడా ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లు సాధించినట్లు సమాచారం. ఈ మూడు భారీ విజయాల్లో త్రిష హీరోయిన్‌గా ఉండటంతో అభిమానులు ఆమెను "లక్కీ ఛార్మ్" అంటూ ప్రశంసిస్తున్నారు. ప్రస్తుతం త్రిష తెలుగులో మెగాస్టార్ చిరంజీవి హీరోగా వశిష్ట మల్లిడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'విశ్వంభర' చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమాలో ఆమె 'అవని' పాత్రలో కనిపించనుండగా, సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.

# రాశి సింగ్ గ్లామర్ షో..

## పచ్చటి చీరలో అదిరిపోయిన అందాలు



టాలీవుడ్‌లో వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న యంగ్ హీరోయిన్ రాశి సింగ్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా షేర్ చేసిన సాంప్రదాయ గ్లామరస్ ఫోటోలు అభిమానులను కట్టిపడేస్తున్నాయి. పచ్చటి రంగు చీరలో, హెవీ నగలతో, మినిమల్ మేకప్‌తో రాశి ఇచ్చిన ఫోజులు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. సంప్రదాయ కట్టులోనూ గ్లామర్‌ను మిళితం చేస్తూ ఆమె చేసిన ఫోటోషూట్‌కు నెటిజన్ల నుంచి భారీ స్పందన వస్తోంది. ఛత్తీస్‌గఢ్‌లోని భిలాయ్‌లో జన్మించిన రాశి సింగ్ చిన్నతనం నుంచే నటిగా ఎదగాలని కలలు కనేది. ఆర్థికంగా స్వతంత్రంగా నిలబడాలనే ఉద్దేశంతో 18 ఏళ్ల వయసులోనే ఎయిర్ హోస్టెస్‌గా ఉద్యోగ జీవితం ప్రారంభించింది. ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌కు వచ్చిన ఆమె, నటనపై ఉన్న ఆసక్తితో ఆ ఉద్యోగాన్ని వదిలేసి సినీ రంగంలో అవకాశాల కోసం ప్రయత్నాలు మొదలుపెట్టింది. 2021లో ఆది సాయికుమార్ హీరోగా వచ్చిన 'శశి' సినిమాతో టాలీవుడ్‌లో హీరోయిన్‌గా అడుగుపెట్టింది. తొలి సినిమానే అయినప్పటికీ భాష తెలియకపోయినా కష్టపడి డైలాగులు నేర్చుకుని తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత 'పోస్టర్', 'జెమ్' వంటి చిత్రాల్లో నటించి మెప్పించిన రాశి సింగ్, కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకుంటూ ముందుకు సాగుతోంది. 'భూతద్దం భాస్కర్ నారాయణ' చిత్రంలో జర్నలిస్ట్ లక్ష్మి పాత్రలో, 'ప్రసన్నవదనం' సినిమాలో ఏసీపీ వైదేహి పాత్రలో ఆమె నటనకు మంచి ప్రశంసలు లభించాయి. అలాగే 'బ్లైండ్ స్పాట్', 'పంచ్ మినార్' వంటి విభిన్న జానర్ చిత్రాల్లోనూ తన ప్రతిభను చాటుకుంది. వెండితెరతో పాటు డిజిటల్ వేదికలపైనా రాశి సింగ్ తన సత్తా చాటుతోంది. 'పాపం పసివాడు', 'త్రీ రోజెస్-2' వంటి వెబ్ సిరీస్‌ల ద్వారా ప్రేక్షకులను ఆకట్టుకుంది. సినిమాల్లో ఎక్కువగా సీరియస్, డీగ్లామరైజ్డ్ పాత్రల్లో కనిపించినప్పటికీ, నిజ జీవితంలో మాత్రం ఎంతో స్టైలిష్‌గా ఉంటుందని అభిమానులు చెబుతున్నారు. "నా సినిమాల్లో ప్రేక్షకులకు నా పాత్ర మాత్రమే కనిపించాలి" అనే భావనతో ముందుకు సాగుతున్న రాశి, సోషల్ మీడియాలో మాత్రం తన గ్లామర్ ఫోటోలతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. తాజాగా పచ్చటి చీరలో ఆమె చేసిన ఫోటోషూట్‌కు "అచ్చమైన తెలుగు అందం", "స్టన్నింగ్ లుక్", "సాంప్రదాయంలో గ్లామర్ క్వీన్" అంటూ నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ప్రస్తుతం రాశి సింగ్ మరికొన్ని క్రేజీ టాలీవుడ్ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి.

# సమంత సినిమాకు విజయ్ షాక్?




టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటిస్తూ నిర్మిస్తున్న తాజా చిత్రం 'మా ఇంటి బంగారం' ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దర్శకురాలు నందిని రెడ్డి తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. విడుదలైన పోస్టర్లు, టీజర్, పాటలు ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. మొదట ఈ చిత్రాన్ని మే నెలలో విడుదల చేయాలని భావించినప్పటికీ, ఐపీఎల్ ప్రభావం కారణంగా విడుదల వాయిదా పడింది. అనంతరం జూన్ 19న సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్ర బృందం నిర్ణయించింది. జూన్ 4న విడుదల కానున్న 'పెద్ది', జూన్ 26న రానున్న 'లెనిన్' మధ్య గ్యాప్‌ను ఉపయోగించుకుని సోలో రిలీజ్ ప్రయోజనం పొందాలని నిర్మాతలు భావించినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పుడు ఈ ప్రణాళికకు ఊహించని అడ్డంకి ఎదురైనట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కోలీవుడ్ స్టార్ హీరో, తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ నటించిన చివరి చిత్రం 'జన నాయకుడు' కూడా అదే తేదీన విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయనే వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి. దర్శకుడు హెచ్. వినోద్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం విజయ్ రాజకీయాల్లోకి పూర్తిగా అడుగుపెట్టే ముందు నటించిన చివరి సినిమా కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే కొన్ని ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ వేదికల్లో జూన్ 19 విడుదల తేదీ కనిపించడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరింది. విజయ్‌కు తమిళంతో పాటు తెలుగు రాష్ట్రాల్లో కూడా భారీ అభిమాన వర్గం ఉండటంతో 'జన నాయకుడు'కి పెద్ద ఎత్తున ఓపెనింగ్స్ వచ్చే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో మల్టీప్లెక్స్‌లు, సింగిల్ స్క్రీన్ థియేటర్లు ఎక్కువగా విజయ్ సినిమాకే ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. ఇది 'మా ఇంటి బంగారం' థియేటర్ కేటాయింపులు, కలెక్షన్లపై ప్రభావం చూపవచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మంచి కంటెంట్ ఉన్నప్పటికీ స్క్రీన్ కౌంట్ తగ్గితే ఓపెనింగ్స్‌పై ప్రభావం పడటం సహజమేనని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. ఇప్పుడు అందరి దృష్టి సమంత నిర్ణయంపైనే నిలిచింది. విజయ్ లాంటి భారీ స్టార్ సినిమాతో పోటీకి సిద్ధమవుతుందా? లేక వ్యాపారపరమైన లెక్కలు చూసుకుని మరోసారి విడుదల తేదీని మార్చుకుంటుందా? అనే అంశం ఆసక్తికరంగా మారింది.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S) Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com